# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 | సంచిక : 278 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | మంగళవారం 28 మే 2024 | పేజీలు : 12 | వెల: 2/-









## కౌంటింగ్‌కు పటిష్ట ఏర్పాట్లు

### జాప్యం లేకుండా ఫలితాలు

### సిఇసి ఆదేశం


**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** కౌంటింగ్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేసుకోవాలని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఆదేశించారు. ఐదు దశల్లో ఎన్నికలు జరిగిన రాష్ట్రాల సిఇఓలు, ఆయా నియోజకవర్గాల ఆర్‌ఓలు, జిల్లాల ఎన్నికల అధికారులతో ఎలక్షన్ కమిషనర్లు జ్ఞానేష్‌కుమార్, డాక్టర్ సుఖ్బీర్‌సింగ్‌సంధుతో కలిసి సోమవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ఫలితాలను ఏ మాత్రం ఆలస్యం లేకుండా సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలన్నారు. అదే సమయంలో ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కూడా పూర్తిస్థాయిలో పాటించాలన్నారు. పోలింగ్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించడం పట్ల అధికారులను ఆయన అభినందించారు. అదే స్ఫూర్తితో జూన్ 4న జరిగే ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

వివరాలు 2లో..

## 2తో ముగియనున్న

# విభజన ఒప్పందం గడువు

### ఇక నుండి 2 రాష్ట్రాల సమస్యలు కేంద్రం పరిధిలోకి



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర విభజన అనంతరం కేంద్రం ఇచ్చిన విభజన హామీలకు జూన్ 2తో గడువు తీరనుంది. ఉమ్మడి రాజధానిగా ఉన్న హైదరాబాద్ ఇక నుండి తెలంగాణకు పరిమితం కానుంది. అక్కడ ఎపికి చెందిన భవనాలనూ తెలంగాణ ప్రభుత్వానికి కేటాయించనున్నారు. వాటికి సంబంధించిన వివరాలతో నివేదిక తయారు చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గతంలోనే సాధారణ పరిపాలన శాఖ అధికారులను ఆదేశించారు. ఉమ్మడి గడువు తీరనున్న తేదీ దగ్గరపడుతున్నా 9, 10 షెడ్యూలులోని ఫిల్మ్ డెవలప్‌మెంట్, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, ఎపి భవన్, ఆర్‌టిసి, సింగరేణి, ఆస్తులకు సంబంధించిన అంశాలు పూర్తిగా తేల్చలేదు. కొన్ని భవనాలను కొలతలు తీసి, సరిహద్దులు నిర్ణయించినా కేటాయింపులు జరగలేదు. రాజధాని అంశాన్ని తేల్చకపోవడంతో ఇప్పటికీ ఉద్యోగులు హైదరాబాద్, విజయవాడ చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ఇటీవల కొన్ని కార్యాలయాలను కర్నూలులో ఏర్పాటు చేసినా ఆర్థికపరమైన అంశాలపై క్లారిటీ రాలేదు. పార్లమెంటు ఎన్నికలు జరిగిన నేపథ్యంలో రెండో తేదీతోనే విభజన చట్టాన్ని ముగించేస్తారా? లేక కొత్త ప్రభుత్వం ఏర్పాటయిందాకా ఆగుతారా? అనే అంశంపై ఇంకా స్పష్టత రాలేదు. విద్యుత్‌కు సంబంధించిన ఆర్థిక లావాదేవీల అంశం సుప్రీంకోర్టులో పెండింగ్ ఉంది. కేసు పెండింగ్‌లో ఉండగా విభజన హామీల అంశాన్ని పూర్తి చేస్తారా? లేక కోర్టు కేసు తేలే వరకూ ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్‌ను కొనసాగిస్తారా? అనే అంశంపై స్పష్టత లేదు. మరోవైపు ఎపికి చెందిన

వివరాలు 2లో..



## పదోతరగతిలో పాఠంగా

# బన్నీ ఉత్సవం..

**కర్నూలు విశ్వం వాయిస్ న్యూస్ :** కర్నూలు జిల్లా బన్ని ఉత్సవానికి గుర్తింపు దక్కింది. పదో తరగతి పాఠ్యపుస్తకంలో బన్ని ఉత్సవాన్ని పాఠంగా చేర్చారు. హొళగుంద మండలం దేవరగట్టు మాల మల్లేశ్వరస్వామి ఆలయంలో దసరా రోజు అర్ధరాత్రి జరిగే బన్నీ జైత్రయాత్ర, కర్రల ఊరేగింపు గురించి పదో తరగతి తెలుగు పుస్తకంలో చేర్చారు. దీనిపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బన్ని ఉత్సవం ప్రాముఖ్యతను భావితరాలు కూడా తెలుసుకుంటారని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా దేవరగట్టు పేరు చెప్పగానే అందరికీ ఠక్కున గుర్తొచ్చేది కర్రల సమరం. దసరా సందర్భంగా బన్నీ ఉత్సవం పేరిట కర్రలతో స్థానికులు కొట్లాడుకోవటం.. ఆ మర్నాడు పేపర్లలో రావటం అందరికీ తెలిసిన విషయమే. అయితే కర్రల యుద్ధం వెనుక కూడా ఓ కథ ఉంది. అయితే ఆ కథకు, ఆ కర్రల సమరానికి ఇప్పుడో గుర్తింపు దక్కింది. 2024-25 విద్యా సంవత్సరానికి గానూ.. ఏపీ ప్రభుత్వం ప్రచురించిన పదో తరగతి పాఠ్యపుస్తకాల్లో బన్నీ ఉత్సవానికి చోటుదక్కింది. పదో తరగతి తెలుగు పుస్తకంలో బన్నీ ఉత్సవాన్ని ఓ పాఠంగా చేర్చారు. అయితే ఈ బన్నీ ఉత్సవం వెనుక కూడా ఓ కథ ఉందని చరిత్రకారులు, పెద్దలు

వివరాలు 2లో..

## పిన్నెల్లి కేసు వాదనలు పూర్తి..

# నేడు తీర్పు



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** పోలీసులు నమోదు చేసిన మూడు కేసుల్లో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ మాచర్ల ఎమ్మెల్యే, వైసిపి అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం హైకోర్టులో వాదనలు ముగిశాయి. తీర్పును మంగళవారం వెలువరిస్తామని న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రకటించారు. కౌంటింగు పూర్తయ్యే వరకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని పిటిషనర్ పిన్నెల్లి, బెయిల్ ఇస్తే కౌంటింగు నాడు అల్లర్లకు పాల్పడే ప్రమాదం ఉన్నందున బెయిల్ ఇవ్వరాదని పోలీసులు, బాధితులు ప్రతివాదన చేశారు. ఇరుపక్షాల వాదనలు పూర్తి కావడంతో తీర్పును మంగళవారం వెలువరిస్తామని న్యాయమూర్తి ప్రకటించారు. తొలుత పిన్నెల్లి తరపున సీనియర్ న్యాయవాది టి నిరంజన్‌రెడ్డి

వివరాలు 2లో..

### ఎన్టీఆర్ క్యాబినెట్‌లో మంత్రిగా పనిచేసిన

### యెర్నేని సీతాదేవి

# కన్నుమూత

### హైదరాబాద్‌లో గుండెపోటుతో మృతి

### స్వస్థలం కృష్ణా జిల్లా కైకలూరు మండలంలోని కోడూరు

### ముదినేపల్లి నుంచి రెండుసార్లు టీడీపీ ఎమ్మెల్యేగా గెలుపు




**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీఆర్ క్యాబినెట్‌లో విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన యెర్నేని సీతాదేవి ఈ ఉదయం కన్నుమూశారు. హైదరాబాద్‌లోని నివాసంలో

వివరాలు 2లో..

## తెలంగాణలో గాలివాన బీభత్సం..

# 13 మంది మృత్యువాత

- నాగర్ కర్నూల్ అతలాకుతలం
- జిల్లాలో ప్రాణాలు కోల్పోయిన ఏడుగురు
- హైదరాబాద్‌లో నలుగురు, మెదక్ జిల్లాలో ఇద్దరి మృతి
- కూలిన భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు, హోర్డింగ్‌లు
- ట్రాఫిక్‌లో చిక్కుకున్న హైదరాబాద్



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** నిన్న సాయంత్రం తెలంగాణ వ్యాప్తంగా గాలివాన బీభత్సం సృష్టించింది. 13 మంది ప్రాణాలు తీసింది. ఒక్క నాగర్ కర్నూల్ జిల్లాలోనే ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. షెడ్డు కూలడంతో తండ్రీకూతుళ్లు సహా నలుగురు, పిడుగుపాటుతో ఇద్దరు, మరో డ్రైవర్ చనిపోయారు. హైదరాబాద్‌లో నలుగురు, మెదక్ జిల్లాలో వేర్వేరు ఘటనల్లో ఇద్దరు మృతి చెందారు. ఈదురు గాలులకు పలు జిల్లాలలో భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలకొరగడంతో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈదురుగాలులు, వర్షానికి

వివరాలు 2లో..

## కవిత బెయిల్ పిటిషన్లపై ఢిల్లీ హైకోర్టులో

# విచారణ రేపటికి వాయిదా

### సీబీఐ, ఈడీ కేసుల్లో దాఖలైన బెయిల్ పిటిషన్లపై జస్టిస్ స్వర్ణకాంత శర్మ విచారణ

### తన పిటిషన్లలో బెయిల్‌తో పాటు అరెస్టు, రిమాండ్‌ను సవాల్ చేసిన కవిత

### కవిత తరఫున వాదనలు వినిపించిన న్యాయవాది విక్రమ్ చౌదరి



**న్యూఢిల్లీ విశ్వం వాయిస్ న్యూస్ :** ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో కవిత బెయిల్ పిటిషన్ పై విచారణను ఢిల్లీ హైకోర్టు మంగళవారానికి వాయిదా వేసింది. సీబీఐ, ఈడీ కేసుల్లో దాఖలైన బెయిల్ పిటిషన్లపై జస్టిస్ స్వర్ణకాంత శర్మ రేపు తదుపరి విచారణ చేపట్టనున్నారు. కాగా, తన పిటిషన్లలో కవిత బెయిల్‌తో పాటు అరెస్టు, రిమాండ్‌ను ఆమె సవాల్ చేశారు. కవిత తరఫున వాదనలు వినిపించిన న్యాయవాది విక్రమ్ చౌదరి ఆమె అరెస్టులో దర్యాప్తు సంస్థలు చట్టాన్ని ఉల్లంఘించాయని పేర్కొన్నారు. ఇప్పటికే ఈడీ, సీబీఐలు కౌంటర్ అఫిడవిట్లను దాఖలు చేశాయి. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు తదుపరి విచారణ జరగనుంది. కాగా, ఫలితం ఎలా ఉన్నా వాదనలు చాలా బాగా ఉన్నాయని విక్రమ్ చౌదరిని జస్టిస్ స్వర్ణకాంత శర్మ ప్రశంసించారు. ఈ సందర్భంగా కవిత తరఫు న్యాయవాది పలు కీలక విషయాలను న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. ఆమెపై కఠిన చర్యలు తీసుకోబోమంటూ సుప్రీంకోర్టులో ఈడీ అండర్ టేకింగ్ ఇచ్చిందని.. కవిత వేసిన రిట్ పిటిషన్ సుప్రీంలో పెండింగులో ఉండడంతో విచారణ ముందుకు సాగడం లేదంటూ ఈడీ సుప్రీంకోర్టుకు లేఖ రాసిందని తెలిపారు. తాము ఇచ్చిన అండర్ టేకింగ్ తదుపరి వాయిదా వరకే అని అందులో స్పష్టం చేశారని చెప్పారు. సుప్రీంకోర్టులో కేసు పెండింగులో ఉండగానే 41 (ఏ) ప్రకారం సమన్లు జారీ చేశారని విక్రమ్ చౌదరి గుర్తు

వివరాలు 2లో..

## సీఎం జగన్ పై రాయి దాడి కేసులో

## నిందితుడి బెయిల్ పిటిషన్‌పై

# తీర్పు రిజర్వ్

### ఏప్రిల్ 13న విజయవాడలో సీఎం జగన్ మేమంతా సిద్ధం బస్సు యాత్ర

### సింగ్ నగర్ వద్ద సీఎం జగన్ పై రాయితో దాడి

### సతీశ్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

### సతీశ్ బెయిల్ పిటిషన్ పై నేడు విజయవాడ కోర్టులో విచారణ



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** మేమంతా సిద్ధం బస్సు యాత్ర సందర్భంగా ఏప్రిల్ 13న విజయవాడలో సీఎం జగన్ పై రాయితో దాడి జరగడం తెలిసిందే. ఈ కేసులో పోలీసులు సతీశ్ అనే వ్యక్తిని అరెస్ట్ చేశారు. కాగా, నిందితుడు సతీశ్ బెయిల్ పిటిషన్ పై విజయవాడ 8వ అడిషనల్ డిస్ట్రిక్ట్ కోర్టు నేడు విచారణ చేపట్టింది. పోలీసులు సతీశ్ ను ఈ కేసులో అక్రమంగా ఇరికించారని అతడి తరఫు న్యాయవాది సలీం పేర్కొన్నారు. వాదనలు విన్న న్యాయమూర్తి తీర్పును రిజర్వ్ చేశారు. అనంతరం తదుపరి విచారణను రేపటికి వాయిదా వేశారు. నిందితుడి బెయిల్ పిటిషన్ తీర్పుకు సంబంధించి రేపు ఉత్తర్వులు ఇవ్వనున్నారు.

## రోడ్డు ప్రమాదాలపై చంద్రబాబు దిగ్భ్రాంతి



రాష్ట్రంలో వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాలపై టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తిరుపతి జిల్లా ఎం కొంగవరం, కృష్ణా జిల్లా


# కేజ్రీవాల్‌కు క్యాన్సర్ లక్షణాలు

### ఢిల్లీ మంత్రి అతిశీ కీలక వ్యాఖ్యలు

### కేజ్రీవాల్‌లో కనిపిస్తోన్న లక్షణాలు తీవ్ర కిడ్నీ సమస్యలు లేదా క్యాన్సర్‌ను సూచిస్తున్నాయన్న అతిశీ

### వైద్య పరీక్షల్లో కీటోన్ స్థాయి చాలా ఎక్కువగా ఉందని తేలినట్లు వెల్లడి

### వైద్యుల పరిశీలనలో ఉన్నప్పటికీ కేజ్రీవాల్ బరువు పెరగడం లేదన్న మంత్రి



**న్యూఢిల్లీ విశ్వం వాయిస్ న్యూస్ :** ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ బరువు తగ్గడంతో పాటు ఆయనకు కీటోన్ స్థాయిలు పెరిగాయని... ఇది ఆందోళనకు గురిచేస్తోందని ఆమ్ ఆద్మీ పార్టీ నేత, ఢిల్లీ మంత్రి అతిశీ

వివరాలు 2లో..

# ఎడిటర్ వాయిస్

## బిఆర్ఎస్ నేతల పెడబొబ్బలు !

దొంగే దొంగాదొంగా అని అరవాలి. ..అల్లరి చేయాలి. గాయ్ చేయాలి. గత్తర లేపాలి. ఇప్పుడు అధికారం కోల్పోయిన బిఆర్ఎస్ అదే చేస్తోంది. అప్పులు చేశారంటే సమాధానం లేదు. కాళేశ్వరం కుప్ప చేశారంటే మాటల్లేవు. ఫోన్ ట్యాపింగ్ జరిగిందంటే ..అది పోలీసులు చేసే పనులంటూ..దాటవేత... ఒక్కటేంటి.. పదేళ్లలో తెలంగాణను చిక్కుముడులు వేసి కోలుకోకుండా దెబ్బవేసిన ఘనత కల్వకుంట వారిది. అయినా ఇంకా పెడబొబ్బలు పెడుతున్నారు. తెలంగాణకు అన్యాయం జరిగిందని అంటున్నారు. ఆరు నెలల్లోనే అస్తవ్యస్తం అయ్యిందని గావు కేకలు పెడుతున్నారు. కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావులు ఎక్కడికి వెళ్లినా అంగట్లో పెద్దమ్మలోళ్లు అరిచినట్లుగా చేస్తున్నారు. పాలేందో నీళ్లేందో తేలిపోయిందట... వద్దురా ఈ కాంగ్రెస్ పాలన అని ప్రజలు మొత్తుకుంటున్నారట..కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందట.. వడ్లకు బోనస్ కాదు కదా అసలు వడ్లే కొనడం లేదట.. రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారట.. రేవంత్ ప్రభుత్వం రివర్స్ గేర్‌లో వెళ్తోందట...మంచి నీళ్లు రావడం లేదు.. కరెంటు లేదు.. పథకాలు బంద్ అయ్యాయట.. కేసీఆర్ హయాంలో రైతులకు కరెంటుకు ఇబ్బంది లేనేలేదట. కాంగ్రెస్ వచ్చాక మోటర్లు కాలిపోతున్నాయట. వడ్లకు బోనస్ బోగస్.. రైతుభరోసా రాలేదు. మహిళలకు 2500 రాలేదు.. అవ్వాతాతల కు 4 వేల పింఛన్ రాలేదు. రైతులకు 2 లక్షల రుణమాఫీ కాలేదు.. ఒక్క ఉచిత బస్సు తప్ప అన్నీ తుస్ అని అట. నిరుద్యోగులకు 4 వేల భృతి ఇస్తామని ఇవ్వడం లేదట.. ఇలా ఎందుకు జరిగిందన్న ఇంగితం లేకుండా మాట్లాతున్నారు. అడిగేవారు లేరనుకుంటున్నారు. తెలంగాణను అధోగతి పాలు చేసిన బిఆర్ఎస్ ఇప్పుడు ఎదురుదాడి చేయడం దుర్మార్గం తప్ప మరోటి కాదు. నిజంగా ఇవన్నీ ఇవ్వాలంటే రాష్ట్రం గాడిలో ఉందా లేదా చెక్ చేయాలి. కానీ కారులో వచ్చిన కల్వకుంట్ల వారు బంగారు తెలంగాణ... ధనిక తెలంగాణ అంటూ ఊదరగొట్టి కరిమింగిన వెలగపండును చేసి వెళ్లారు. వారి నిర్వాకంపై ప్రపంచ మంతా కోడై కూస్తుంటే ప్రజలకు తెలియకుండా..వారి మదిలో చేరుకుండా గత్తర లేపుతున్నారు. నిజానికి గత ప్రభుత్వాలు చేసిన పాపాలపై ఆనాటి పాలకలును నిలదీసి కక్కించేలా చట్టాలు రావాలి. ఉత్త పుణ్యానికి తెలంగాణను పూర్తిగా డొల్లగా మార్చారు. చెప్పుకుంటూ పోతే అనేక విషయాలు చర్చించవచ్చు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్‌షిప్‌లు అందడంలేదంటే కారణం..గత ప్రభుత్వం. ఉద్యోగుల సప్లిమెంటరీ బిల్లులు క్లియర్ కావడం లేదంటే గత పాలకులే కారణం. ఇలా చెప్పుఉంటూ పోతే అనేక విధాలుగా అప్పులకుప్ప చేసి అందమైన బొమ్మను చూపారు. ప్రభుత్వ ఆస్పత్రులకు మందులు సరఫరా చేసే కంపెనీలకు బిల్లుల చెల్లింపు జరగలేదు. ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకూ చెల్లింపుల్లేవు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేరుకు పోయిన బిల్లులు ఇప్పటికీ క్లియర్ కావడం లేదు. ఖజానాలో సొమ్ములేక ప్రభుత్వం వీటిని పెండింగ్‌లో పెడుతోంది. దీంతో ఆయా వర్గాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయి. కాలేజీ యాజమాన్యాల నుంచి విద్యార్థులకు సమస్యలు ఎదురవుతుండగా, ఆస్పత్రుల్లో మందులు లభించక, ఆరోగ్యశ్రీ సేవలు సవ్యంగా అందక రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించిన బకాయిలు చెల్లించకపోవడంతో కాలేజీల నిర్వహణ కష్టంగా మారిందని యాజమాన్యాలు వాపోతున్నాయి. కాలేజీలను మూసేసుకునే పరిస్థితి దాపురిస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. మరోవైపు ఔషధ కంపెనీలు తమకు బకాయిలు చెల్లించకపోతే ప్రభుత్వ ఆస్పత్రులకు మందులు సరఫరా చేయలేమంటూ చేతులెత్తేస్తున్నాయి. ఇక ఆరోగ్యశ్రీ బిల్లులు పది నెలలుగా క్లియర్ కావడం లేదని నెట్‌వర్క్ ఆస్పత్రుల సంఘం అంటోంది. అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగానే ఉండడానికి గతంలో కెసిఆర్

ప్రభుత్వ నిర్వాకం తప్ప మరోటి కాదు. వారు చేసిన అప్పులకు వడ్డీలు తడిసి మోపెడు అయ్యాయి. నెలవారీగా సమకూరుతున్న రాబడులు.. నెలవారీ వ్యయాలకే సరిపోతుండడంతో ప్రభుత్వ ఖజానాలో సొమ్ము మిగలడం లేదు. జీతాలు చెల్లించడం గగనంగా మార్చారు. రాష్ట్రంలోని వివిధ ఇంజనీరింగ్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌ల బకాయిలు ఐదేళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్నాయంటే ఎంత దారుణంగా గత ప్రభుత్వం వ్యవహరించిం దో చర్చించాలి. 2019-20 సంవత్సరం నుంచి ఫీజులను ప్రభుత్వం కాలేజీ యాజమాన్యాలకు చెల్లించక పోవడంతో అవి భారీగా పేరుకుపోయాయి. వీటికి ప్రతి ఏటా కొంత కలుస్తూ ప్రస్తుతం ఈ రెండు పద్దుల కింద రూ.6 వేల కోట్ల దాకా పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో రీయింబర్స్‌మెంట్ బకాయిలే రూ.4 వేల కోట్లకు పైగా ఉన్నట్లు సమాచారం. ఫలితంగా ఇంజనీరింగ్ పూర్తి చేసుకుని బయటికెళ్లబోయే విద్యార్థుల పరిస్థితి ఆందోళనకరంగా మారింది. మరోవైపు ఇంటర్, డిగ్రీ పూర్తియిన విద్యార్థులు రెండు మూడేళ్ల క్రితమే కోర్సును పూర్తి చేసినా.. ఫీజు రీయింబర్స్ కాలేదు. ప్రధానంగా అప్పుల అసలు, వడ్డీలు చెల్లించాలంటేనే ప్రభుత్వానికి పెద్ద సమస్యగా మారింది. నెలవారీగా సమకూరుతున్న రాబడులు... నెలవారీ వ్యయాలకే సరిపోతున్నాయి. ఇందులో ప్రతి నెలా అన్ని రకాల రాబడుల ద్వారా రూ.12-14 వేల కోట్ల వరకు నిధులు సమకూరుతున్నాయి. నెలకు మరో రూ.4-5 వేల కోట్ల వరకు రుణాలు తీసుకుంటోంది. ఇలా వచ్చే రూ.18-19 వేల కోట్లను ఉద్యోగుల వేతనాలు, పెన్షన్లు, సంక్షేమ పథకాలు, సబ్సిడీలు, అప్పుల కిస్తులు, వడ్డీ చెల్లింపులకు సర్దుతోంది. పర్యవసానంగా సప్లిమెంటరీ బిల్లుల క్లియరెన్స్‌కు ఖజానాలో సొమ్ము మిగలడం లేదు. అప్పుల అసలు, వడ్డీల కింద 2023-24లో ప్రభుత్వం రూ.53,978 కోట్లను చెల్లించాల్సి వచ్చింది. అంటే... నెలకు సగటున రూ.5 వేల కోట్లు అసలు, వడ్డీలకే సరిపోయాయి.ఉద్యోగుల వేతనాలు, పెన్షన్ల కింద రూ.4,500 కోట్లకు పైగా చెల్లించాలి. ఈ వడ్డీలు, వేతనాలే సింహభాగం నిధులను హరిస్తున్నాయి. ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని శాఖలను ఊడ్చేశారు. అందినకాడికి కల్వకుంట్ల వారు అప్పులు చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ మీద పడి కుటుంబమంతా ఏడ్చేస్తోంది. వీరికి తోడు బిజెపి వారు కూడా శాపనార్థాలు లంఘించుకున్నారు. ప్రభుత్వం రాగానే సర్దుకునే లోపే చేస్తున్న విమర్శలు..కేవలం చేసిన తప్పులను,అప్పులను కప్పి పుచ్చుకునేందుకే అని వేరుగా చెప్పాల్సిన పనిలేదు.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# పర్యావరణానికి సవాల్‌గా వ్యర్థాలు

## మంచుకొండల్లో గుట్టల్లా పేరుకుంటున్న చెత్త
## పర్వతారోహకులు, పర్యాటకుల తాకిడితో పెరుగుతన్న కాలుష్యం



ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన పర్వత శిఖరం ఎవరెస్ట్ చెత్తకుప్పగా మారుతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. పర్యాటకులకు తోడు, పర్వతారోహకులు వదిలేస్తున్న చెత్త కారణంగా పర్వత శ్రేణులు కాలుష్యం బారిన పడుతున్నాయి. ఇది మనకు తీరని నష్టం చేస్తుందని ప్రముఖ పర్యావరణవేత్త ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. దీనినుంచి గుణపాటం నేర్చుకోవాల న్నారు. ప్లాస్టిక్ సహా వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయడం వల్ల పర్యావరణం దెబ్బతింటోందన్నారు. మరో ముఖ్యంగా 8,848 మీటర్ల ఎత్తు ఉండే ఎవరెస్ట్ శిఖరంపై టన్నుల కొద్దీ చెత్త పేరుకుపోతున్నది. ఎవరెస్ట్ అధిరోహణకు ఏటా వేలా మంది పర్వతారోహకులు వెళ్తుంటారు. వీరంతా వాడి పడేసే వస్తువులు, ఇతరత్రా వాటి వల్ల ఎవరెస్టు పర్వతం ప్రపంచంలోనే ఎత్తయిన వ్యర్థ పదార్థాల డంపింగ్‌గా మారుతున్నది. గత కొన్నేండ్ల కార్యకలాపాల వల్ల పర్వతంపై 50 టన్నుల మేర చెత్త మిగిలి ఉండే అవకాశం ఉన్నదని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఎవరెస్టు బేస్ క్యాంపు వద్ద ప్రతి సీజన్‌లో 75 టన్నుల వ్యర్థాలను తొలగిస్తుంటారు. ఇంకా పలు ప్రాంతాల్లో చెత్త పేరుకుపోవడం, దాన్ని తొలగించడం ప్రతి ఏడాది ఒక నిరంతర ప్రక్రియగా మారింది. ఇది అత్యంత దారుణమైన నిజమని పురుషోత్తం రెడ్డి అన్నారు. ఇలాంటి వాటిని ఎలా నిర్మూలించుకోగలమో ఆలోచన చేయాలన్నారు. ఎవరెస్టు పర్వతం, దాని సమీపంలోని సాగరమాత నేషనల్ పార్క్‌కు ఏటా వేలాది మంది పర్యాటకులు వస్తుంటారు. 2014, 2017 మధ్య ఈ సంఖ్య రెట్టింపు అయింది. ప్రస్తుతం ప్రతి ఏడాది 60 వేల మంది వరకు విదేశీ పర్యాటకులు పార్కుకు వస్తున్నారు. వీరికి అదనంగా వేలాది నేపాలీ గైడ్స్ ఉంటుంటారు. వీరు ప్రతి ఏడాది 1,000 టన్నుల వ్యర్థాలను వదిలి వెళ్తారని ఒక అంచనా. అయితే ఇందులో చాలా వరకు పార్కులోనే ఉండిపోతున్నది. ప్రధానంగా పర్వతారోహణను ప్రారంభించే ఎవరెస్టు బేస్ క్యాంపు వద్ద అధికంగా వ్యర్థాలు పడి ఉంటున్నాయి. క్యాంపుల వద్ద ఉండే చెత్తను చాలా వరకు శుభ్రం చేస్తున్నప్పటికీ, పర్వతంపై ఉండే వ్యర్థాల మొత్తాన్ని క్లీన్ చేయడం సాధ్యపడటం లేదు. ఎందుకంటే అంత ఎత్తుకు వెళ్లి వాటిని సేకరించి మళ్లీ కిందకు తీసుకుని రావడం సాధ్యమయ్యే పనిగా లేదు. ఎవరెస్టుపై అత్యంత కాలుష్య ప్రాంతంగా నాల్గవ క్యాంపు ఉన్నది. ఇది పర్వతారోహకులు చివరగా ఆగే స్థలం. సముద్ర మట్టానికి 7,900 మీటర్ల ఎత్తులో ఉండే, డెత్ జోన్‌గా పిలిచే ఈ ప్రాంతం నుంచి వ్యర్థాలను తీసుకురావడం అంత సులభం కాదని ది ఎవరెస్టు ప్రాజెక్టు సీఈవో కౌఫ్‌మాన్ పేర్కొన్నారు. ఈ సైట్ వద్ద పర్వతారోహకులు కొంత సేపు మాత్రమే ఆగుతారు. తమ ప్రాణాలకు ముప్పు పొంచి ఉండే నేపథ్యంలో కిందకు దిగి వచ్చే సమయంలో చాలా త్వరగా వచ్చేస్తారు. ఈ క్రమంలో తమకు సంబంధించిన టెంట్లు, ఆక్సిజన బాటిళ్లు, స్టీల్ గిన్నెలు, స్పూన్లు వంటివి అక్కడే వదిలేస్తారు. వ్యర్థాల నిర్వహణను సాగరమాత పొల్యూషన్ కంట్రోల్ బోర్డు(ఎస్‌పీసీసీ) చేపడుతున్నది. 2014 నుంచి ఎవరెస్టు బేస్ క్యాంపును దాటి వెళ్లిన వారు తిరిగి 8 కేజీల వ్యర్థాలను తమ వెంట కిందకు తీసుకురావాలనే నిబంధన పెట్టారు. లేకుంటే 4 వేల డాలర్లు(రూ.3.3 లక్షలు) డిపాజిట్‌ను కోల్పోవాల్సి ఉంటుంది. వ్యర్థాల నిర్వహణకు ఎస్‌పీసీసీ ఎంత ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, సమస్య పూర్తిగా పరిష్కారం అవుతున్నట్టు కనిపించడం లేదు. మరోవైపు ఎవరెస్టుపై చెత్తను తొలగించడంలో నేపాల్ సైన్యం కూడా సహకారం అందిస్తున్నది. 2022లో ఎవరెస్టు, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో 34 టన్నుల వ్యర్థాలను తొలగించామని ఆర్మీ పేర్కొన్నది. ఈ క్రమంలో నిబంధనలు కఠినతరం చేయాలని ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి అన్నారు.

## కౌంటింగ్‌కు పటిష్ట ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

ఓట్ల లెక్కింపు రోజు ఇవిఎమ్‌లను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పాస్‌లు లేని వారిని ఎటువంటి పరిస్థితుల్లోనూ అనుమతించవద్దని, నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. పవర్ బ్యాక్ అప్, ఫైర్ సేఫ్టీ పరికరాలను సిద్ధంగా ఉంచుకోవాలని, అత్యవసర ఆరోగ్య సేవలు అందించేందుకు అంబులెన్స్‌లు కూడా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సుశిక్షితులైన ఎన్నికల సిబ్బందితో పాటు కంప్యూటర్లు, ప్రింటర్లు, స్కానర్ వంటి పరికరాలను ముందస్తుగా ఓట్ల లెక్కింపు కేంద్రాలకు చేర్చుకోవాలన్నారు. ఓట్ల లెక్కింపు పూర్తయిన తర్వాత ఆయా ఇవిఎమ్‌లపై మార్కు చేస్తూ వెంటనే వాటిని సీల్ చేసి ఒక క్రమపద్ధతిలో సురక్షితంగా భద్రపరచాలన్నారు. ఎన్నికల ఫలితాలను ప్రకటించే విషయంలో ఏ మాత్రం ఆలస్యం చేయొద్దని, డిస్‌ప్లే బోర్డుల ద్వారా ఎప్పటికప్పుడు కచ్చితమైన ఎన్నికల ఫలితాలను ప్రకటించాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్‌మీనా, అదనపు సిఇఓలు పి.కోటేశ్వరరావు, ఎమ్ఎన్ హరీందర్ ప్రసాద్ పాల్గొన్నారు.

## 2తో ముగియనున్న
## విభజన ఒప్పందం గడువు

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగులు తెలంగాణలో 1,200 మంది వరకూ ఉన్నారు. ఇక్కడ నుండి అక్కడకు వెళ్లాల్సిన ఉద్యోగులు 1,600 మందికిపైగా ఉన్నారు. మూడేళ్ల క్రితం దీనిపై రెండు ప్రభుత్వాల మధ్య సానుకూల చర్చలు జరిగాయి. ఒకట్రెండు రోజుల్లో ఉద్యోగుల మార్పిడి ఒప్పందం జరుగుతుందని అనుకుంటున్న సమయంలో అక్కడి ప్రభుత్వం వెనక్కు తగ్గింది. దీంతో ఆ అంశం పెండింగులో ఉంది. విద్యుత్ బకాయిలకు సంబంధించి రూ.8 వేల కోట్ల అంశం ఇంకా తేల్చలేదు. దీనిపై సిఎం జగన్ గానీ, గత సిఎం చంద్రబాబు గానీ పూర్తిగా తేల్చకుండా నాన్చుడు ధోరణితో వ్యవహరించారు. పదేళ్లపాటు హైదరాబాద్ ఉమ్మడి రాజధానితోపాటు, రెండు రాష్ట్రాల మధ్య సమస్యలు కూడా పదేళ్లలో పరిష్కరించుకోవాలి. లేనిపక్షంలో పరస్పర అంశాల వ్యవహారం కేంద్రం పరిధిలోకి వెళ్లిపోతుంది. ఇప్పుడు ఇదో పెద్ద సమస్యగా మారింది. పెండింగ్‌లో ఉన్న సుమారు ఎనిమిది రంగాలకు సంబంధించిన అంశాలు ఇక నుండి కేంద్ర పర్యవేక్షణలోకి వెళ్లనున్నాయి.

**వారి అడ్రస్ వేరే రాష్ట్రంలో..**

ఇప్పటి వరకూ రాష్ట్రానికి చెందిన ఎక్కువ మంది ప్రజాప్రతినిధుల అడ్రస్ హైదరాబాద్‌గానే ఉంది. సాయంత్రం అక్కడకు వెళ్లడం, ఉదయం ఇక్కడకు రావడం పనిగా పెట్టుకున్నారు. వ్యాపార లావాదేవీలు, కంపెనీల అడ్రస్‌లన్నీ హైదరాబాద్ కేంద్రంగానే నడుస్తున్నాయి. కుటుంబాలు, పిల్లల చదువులు అన్నీ దాంతోనే ముడిపడి ఉన్నాయి. జూన్ రెండు లేదా కొత్త ప్రభుత్వం వచ్చి పార్లమెంటు చేసిన ఒప్పందం ప్రకారం నిర్ణయం తీసుకుని హైదరాబాద్‌ను తెలంగాణకు అప్పగించేస్తే ఇప్పుడు ఎపిలో ఉన్న అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకుల అడ్రస్‌లన్నీ వేరే రాష్ట్రంలోనే ఉండనున్నాయి. జూన్ రెండు తరువాత ఇదే కీలక అంశంగా ముందుకు రానుంది.

## పదోతరగతిలో పాఠంగా బన్నీ ఉత్సవం..

(మొదటి పేజీ తరువాయి)

చెప్తుంటారు. కర్నూలు జిల్లా హొలగుంద మండలం దేవరగట్టు అడవుల్లోని కొండల్లో అప్పట్లో రుషులు, మునులు తపస్సు చేసేవారు. అయితే అదే ప్రాంతంలో ఉండే మణ్యాసురుడు, మల్లాసురులనే రాక్షసులు ఈ రుషుల తపస్సుకు భంగం కలిగించేవారు. దీంతో వీరి ఆగడాల గురించి ఆ మునిపుంగవులు బ్రహ్మవద్ద మొరపెట్టుకోగా.. మహావిష్ణువు వద్దకు వెళ్లాలని బ్రహ్మ సూచించారట. దీంతో ఆ మునులు విష్ణువు వద్దకు వెళ్లగా.. ఆయన కూడా తన వల్లకాదని చెప్పారట. మణ్యాసురుడు, మల్లాసురులు శివభక్తులని వారిని.. కావున పరమేశ్వరుడి వద్దకు వెళ్లారని సూచించారట. ఇక శ్రీమహావిష్ణువు సూచనతో పరమేశ్వరుడిని శరణు వేడగా.. ఆయన మణ్యాసురుడు, మల్లాసురులను సంహరించుకునేందుకు పూనుకున్నారట. అయితే ఆ అసురులు అహంకారాన్ని వీడి.. పరమేశ్వరుణ్ని శరణు వేడారట. అలాగే కొండపై వెలసి అనుగ్రహించాలని కోరగా.. శివుడు కూర్మావతారంలో ఓ బండరాయికి మూలవిరాట్టుగా అవతరించడం జరిగిందని పెద్దలు చెప్పేమాట. అయితే దసరా రోజున మాలమల్లేశ్వర స్వామికి కళ్యాణం జరుగుతుంది. రాత్రి 12 గంటల సమయంలో కళ్యాణం తంతు పూర్తికాగానే.. ఉత్సవ విగ్రహాలతో నెరినికి , నెరనికి తాండా, కొత్తపేట గ్రామాల భక్తులు జైత్రయాత్రగా బయల్దేరుతారు. ఈ యాత్ర సింహగట్టం చేరుకోగానే.. సులువాయి, విరుపాపురం, ఎల్లార్తి , హరికేర, బిలేహాల్, నెట్రవట్టి గ్రామాల ప్రజలు ఉత్సవ విగ్రహాల కోసం కర్రలతో వీరిపై తలపడతారు. రెండు వర్గాల మధ్య కర్రల సమరం జరుగుతుంది. ఇదే బన్ని ఉత్సవంగా ప్రసిద్ధి చెందింది. అయితే ఇప్పుడీ బన్ని ఉత్సవం పాఠంగా చేరడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బన్నీ ఉత్సవం ప్రత్యేకత, సంప్రదాయాల గురించి భావితరాలకు కూడా తెలుస్తుందంటున్నారు.

## పిన్నెల్లి కేసు వాదనలు పూర్తి.. నేడు తీర్పు

(మొదటి పేజీ తరువాయి)

వాదిస్తూ, ఓట్ల లెక్కింపు అయ్యే వరకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా పోలింగు ఏజెంట్లను నియమించుకోవాల్సిన అవసరం ఉందని, పోలీసులు అరెస్టు చేస్తే దాని ప్రభావం ఎన్నికలపై పడుతుందని చెప్పారు. ఇప్పటికే ఇవిఎంల కేసులో జూన్ 6 వరకు అరెస్టు చేయకుండా ఇదే హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసిందని గుర్తు చేశారు. అదేవిధంగా పోలీసులు అక్రమంగా నమోదు చేసిన హత్యాయత్నం, ఇతర కేసుల్లో తాత్కాలిక రక్షణ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ఏ విధమైన షరతులు విధించినా అమలు చేసేందుకు పిటిషనరు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఫిర్యాదుదారు నంబూరి శేషగిరిరావు, చెరుకూరి నాగ శిరోమణి తరపున సీనియర్ న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు ఇంప్లీడ్ పిటిషన్ వేసి వాదించారు. బెయిల్ ఇస్తే పోలింగ్ రోజు మాదిరిగానే కౌటింగ్ రోజున కూడా దౌర్జన్యాలకు పాల్పడే అవకా శాలు ఉన్నాయన్నారు కౌంటింగ్ కేంద్రానికి వెళ్లేలా ఉత్తర్వులు ఇవ్వొద్దని కోరారు.

## ఎన్టీఆర్ క్యాబినెట్‌లో మంత్రిగా పనిచేసిన
## యెర్నేని సీతాదేవి కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)

గుండెపోటుతో ఆమె మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. ముదినేపల్లి నుంచి రెండుసార్లు టీడీపీ ఎమ్మెల్యేగా విజయం సాధించిన సీతాదేవి విజయ డెయిరీ డైరెక్టర్ గానూ పనిచేశారు. ఆమె స్వస్థలం కైకలూరు మండలంలోని కోడూరు. 2013లో సీతాదేవి బీజేపీలో చేరారు. సీతాదేవి కుటుంబానికి రాజకీయ నేపథ్యం ఉంది. ఆమె భర్త నాగేంద్రనాథ్ (చిట్టి) ఏపీ రైతాంగ సమాఖ్య, కొల్లేరు పరిరక్షణ కమిటీ అధ్యక్షుడిగా, కృష్ణా, గోదావరి, పెన్నా డెల్టా డ్రైనేజీ బోర్డు సభ్యుడిగా పనిచేశారు. నిరుడు ఆయన కన్నుమూశారు. నాగేంద్రనాథ్-సీతాదేవి దంపతులకు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. నాగేంద్రనాథ్ సోదరుడు దివంగత యెర్నేని రాజారామచందర్ కైకలూరు నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. సీతాదేవి మృతికి పలువురు రాజకీయ నాయకులు సంతాపం తెలిపారు.

## తెలంగాణలో గాలివాన బీభత్సం..
## 13 మంది మృత్యువాత

(మొదటి పేజీ తరువాయి)

నాగర్ కర్నూల్ జిల్లాకు తీవ్ర నష్టం వాటిల్లింది. రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని పలుప్రాంతాల్లో గాలి దుమారం ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. హైదరాబాద్‌లో మధ్యాహ్నం మూడు గంటల సమయంలో గంటకు దాదాపు 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీయడంతో చెట్ల కొమ్మలు, హోర్డింగ్‌లు విరిగిపడ్డాయి. ఇళ్లపై రేకులు ఎగిరిపోయాయి. నగర వ్యాప్తంగా ట్రాఫిక్ స్తంభించిపోయింది. కూకట్‌పల్లి, మియాపూర్, శేరిలింగంపల్లి, ఐటీ కారిడార్ సహా పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. ఇంకోవైపు, ఉష్ణోగ్రతలు కూడా అదే స్థాయిలో నమోదయ్యాయి. జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం జైనలో ఏకంగా 46.5 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. అదే మండలంలోని బుద్దేష్పల్లిలో 46.21 డిగ్రీలు నమోదు కాగా రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాలో 45 డిగ్రీలు దాటేసింది.

## కవిత బెయిల్ పిటిషన్లపై ఢిల్లీ హైకోర్టులో
## విచారణ రేపటికి వాయిదా

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. సీఆర్‌పీసీ 161 ప్రకారం మొదట నోటీసులు ఇచ్చినవారు, ఆ తర్వాత 41 (ఏ)కు ఎందుకు మారారో తెలియదన్నారు. సుప్రీంలో విచారణ జరుగుతుండగానే ఈడీ బృందం కవిత ఇంట్లో ఉందని చెప్పారు. అదే రోజు ఆమెను అదుపులోకి తీసుకుంటున్నట్లు ప్రకటించిందని తెలిపారు. అలాగే జ్యూడీషియల్ కస్టడీలో ఉండగానే కవితను ప్రశ్నించాలంటూ సీబీఐ పిటిషన్ వేసింది. ఆ పిటిషన్‌ను న్యాయస్థానం అంగీకరించింది. కానీ, దీని గురించి ఆమెకు మాత్రం ఎలాంటి సమాచారం లేదని చెప్పుకొచ్చారు. సీఆర్‌పీసీ నిబంధనల ప్రకారం సీబీఐ ప్రశ్నించాలంటే కవిత వాదన కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఆ తర్వాత కనీసం అరెస్ట్ వారెంట్ కూడా లేకుండానే సీబీఐ అరెస్టు చేసిందన్నారు. రేపు మధ్యాహ్నం కౌంటర్ వాదనలు వినిపిస్తామని న్యాయస్థానానికి ఈడీ తెలిపింది.

## కేజ్రీవాల్‌కు క్యాన్సర్ లక్షణాలు

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. కేజ్రీవాల్‌లో కనిపిస్తోన్న లక్షణాలు తీవ్ర కిడ్నీ సమస్యలు లేదా క్యాన్సర్‌ను సూచిస్తున్నాయన్నారు. మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్‌పై ఉన్నారు. తన బెయిల్‌ను మరో ఏడు రోజులు పొడిగించాలని కేజ్రీవాల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో అతిశీ మాట్లాడుతూ... కేజ్రీవాల్ అకస్మాత్తుగా బరువు తగ్గడమనేది ఆందోళన కలిగించే అంశమన్నారు. కస్టడీ నుంచి బయటకు వచ్చాక వైద్యుల పరిశీలనలో ఉన్నప్పటికీ కేజ్రీవాల్ తిరిగి బరువు పెరగడం లేదన్నారు. వైద్య పరీక్షల్లో ఆయన కీటోన్ స్థాయి చాలా ఎక్కువగా ఉందని తేలిందన్నారు. అధిక కీటోన్ స్థాయిలు, ఆకస్మికంగా బరువు తగ్గడమనేది క్యాన్సర్‌తో పాటు కిడ్నీ సంబంధ వ్యాధులకు సంకేతమని ఆందోళన వ్యక్తం చేశారు. కేజ్రీవాల్ పెట్ స్కాన్‌తో పాటు ఇతర పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచించినట్లు చెప్పారు.

## పి. గన్నవరం నియోజకవర్గం తెదేపా పార్టీ కో ఆర్డినేషన్ సభ్యులుగా దాసరి నియామకం

**పి. గన్నవరం / అంబాజీపేట**



పి. గన్నవరం నియోజకవర్గం తెదేపా పార్టీ కో ఆర్డినేషన్ నియామక సభ్యులుగా ఉత్తర్వులు అందుకున్నట్లు మాజీ ఎంపీపీ , అమలాపురం పార్లమెంట్ అధికార ప్రతి నిధి దాసరి వీర వెంకట సత్యనారాయణ ( డి వి) విలేకరులకు తెలిపారు. తెదేపా జాతీయ అధ్యక్షులు , మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చన్న నాయుడు కార్యాలయం ద్వారా ఉత్తర్వులను అందుకున్నట్లు దాసరి వీర వెంకట సత్యనారాయణ తెలిపారు. ఈసందర్భంగా దాసరి వీర వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు పార్టీ మారలేదని తెలుగుదేశం పార్టీలోనే అంకితభావంతో పని చేశానని అన్నా. గత 40 సంవత్సరాలుగా . తెదేపా పార్టీలో ఉంటూ పార్టీ కోసం విశేష సేవలు అందించాలని అన్నారు. కష్టపడిన వారిని పార్టీ ఎప్పుడూ గుర్తుంచుకుంటుందని అన్నారు. ఈ పదవి తనకు మరింత బాధ్యతనిచ్చిందని రాబోయే రోజులలో పార్టీ కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. పి గన్నవరం నియోజకవర్గ కన్వీనర్ నామన రాంబాబుకి ,తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు , శ్రేయోభిలాషులకు, మిత్రులకు, అభిమానులకు పేరుపేరునా దాసరి వీర వెంకట సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

## విలువలతో కూడిన విద్య అవసరం,, కాకినాడ జిల్లా ఏలేశ్వరం,





**మే 27, విశ్వం వాయిస్ న్యూస్,, ఏలేశ్వరం:** ప్రస్తుత సమాజంలో సాంకేతిక పరిజ్ఞానంతో పాటు విలువలతో కూడిన విద్య ఎంతో అవసరమని మాస్టర్ అప్పన్నబాబు అన్నారు. స్థానిక శాఖా గ్రంధాలయ ఆవరణలో ఆదివారం వేసవివిజ్ఞాన శిబిరం 12 రోజు కార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. అక్షర, భాష దోషాలు లేకుండా కథలు పద్యాలు నేర్చుకునే విధానాన్ని ఆయన వివరించారు. అనంతరం ప్రముఖ చిత్రకారుడు మామిడి రాము విద్యార్థులకు చిత్రలేఖనంలో మెలకువలు నేర్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు మజ్జి నాగేశ్వరరావు, గ్రంథాలయ పాలకుడు కవికొండల సత్యనారాయణ, విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

## విలువలతో కూడిన విద్య అవసరం,, కాకినాడ జిల్లా ఏలేశ్వరం,




**మే 27, విశ్వం వాయిస్ న్యూస్,, ఏలేశ్వరం:** ప్రస్తుత సమాజంలో సాంకేతిక పరిజ్ఞానంతో పాటు విలువలతో కూడిన విద్య ఎంతో అవసరమని మాస్టర్ అప్పన్నబాబు అన్నారు. స్థానిక శాఖా గ్రంధాలయ ఆవరణలో ఆదివారం వేసవివిజ్ఞాన శిబిరం 12 రోజు కార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. అక్షర, భాష దోషాలు లేకుండా కథలు పద్యాలు నేర్చుకునే విధానాన్ని ఆయన వివరించారు. అనంతరం ప్రముఖ చిత్రకారుడు మామిడి రాము విద్యార్థులకు చిత్రలేఖనంలో మెలకువలు నేర్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు మజ్జి నాగేశ్వరరావు, గ్రంథాలయ పాలకుడు కవికొండల సత్యనారాయణ, విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

### పల్లాలమ్మ అమ్మవారి జాతర తీర్థ మహోత్సవాల సందర్భంగా ఏటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా

## భారీగా బందోబస్తు ఏర్పాటు

**కొత్తపేట డిఎస్పి రమణ**




**కొత్తపేట మే 27. విశ్వం వాయిస్ న్యూస్.** వానపల్లి గ్రామ దేవత శ్రీ పల్లాలమ్మ అమ్మవారి జాతర తీర్థ మహోత్సవాల సందర్భంగా ఏటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భారీగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని కొత్తపేట డిఎస్పి రమణ తెలిపారు. ఈ సందర్భంగా వానపల్లి పల్లలమ్మ అమ్మవారి ఆలయాన్ని అక్కడ జరిగే ఉత్సవాలని స్వయంగా డిఎస్పి పరిశీలించారు వానపల్లి గ్రామ దేవత శ్రీ పల్లాలమ్మ అమ్మవారి జాతర తీర్థ మహోత్సవాల సందర్భంగా ఏటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భారీగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని కొత్తపేట డిఎస్పి రమణ తెలిపారు. ఈ సందర్భంగా వానపల్లి పల్లలమ్మ అమ్మవారి ఆలయాన్ని అక్కడ జరిగే ఉత్సవాలని స్వయంగా డిఎస్పి పరిశీలించారు.

# 75 సంవత్సరాలుగా తమ రోజ్ మిల్క్ ప్రజలకు నచ్చడానికి క్వాలిటీ ప్రధాన లక్ష్యం

**ప్రజలకు మరింత చేరువగా ఇక రోజ్ మిల్క్ - రాజమండ్రి మైయిన్ రోడ్డులో రోజ్ స్ట్రీట్ ప్రారంభం- రోజ్ మిల్క్ అభిమానులకు పండగే- ప్రజలకు మరింత చేరువగా ఇక రోజ్ మిల్క్ - బళ్ళద్వారా వీధుల్లో రోజ్ మిల్క్ ఉత్పత్తుల క్రయాలకు శ్రీకారం రోజ్ మిల్క్ యజమానులు గుబ్బా రామచంద్రరావు,రిషి శ్రీకాంత్ వెల్లడి**




**-రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** రోజ్ మిల్క్ అభిమానుల కోసం రాజమండ్రి మెయిన్ రోడ్డులో రోజ్ స్ట్రీట్ పేరుతో నూతన షాపు ప్రారంభించినట్లు రోజ్ మిల్క్ యజమానులు గుబ్బా రామచంద్ర రావు,ఆయన కుమారుడు రిషి శ్రీకాంత్ చెప్పారు.రాజమండ్రి చాంబర్ ఆఫ్ కామర్స్ భవనం రోడ్డు మీద కొత్తగా ప్రారంభించిన రోజ్ స్ట్రీట్ షాపు వివరాలను వారు వెల్లడించారు.తన తండ్రి గుబ్బా సింహాచలం 1950 లో మెయిన్ రోడ్డులో( నల్లమందుసందు) వద్ద తోపుడుబండిమీద రాజమండ్రి రోజ్ మిల్క్ పేరుతో వ్యాపారం ప్రారంభించారని 1982 వరకు ఆయన కొనసాగించారని గుబ్బా రామచంద్ర రావు చెప్పారు.1976 నుంచి తన తండ్రికి తాను సహాయంగా వ్యాపారం చూసేవాడినని,అనేకమంది ప్రముఖుల ఇళ్ళలో జరిగే ఫంక్షన్లకు రోజ్ మిల్క్ సరఫరా చేసినట్లు వివరించారు.1977 దివిసీమ ఉప్పెన బాధితుల సహాయార్థం రాజమండ్రి వచ్చిన మహానటులు ఎన్.టి. రామారావు,అక్కినేని నాగేశ్వరరావు కు తమ రోజ్ మిల్క్ అందించామని సంతోషంగా చెప్పారు.తన తండ్రి తర్వాత ఆ వ్యాపారం తాను చూసేవాడినని, రోజుకు 18 గంటలు కష్టపడి తమ రోజ్ మిల్క్ కు ఒక బ్రాండ్ తీసుకు వచ్చామని రామచంద్రరావు తెలిపారు.తమ సొంత డెయిరీ పాలు 75 శాతం వినియోగిస్తామని చెప్పారు. మూడోతరంలో తన కుమారుడు రిషి శ్రీకాంత్ ఈ వ్యాపారాన్ని కొత్తపుంతలు తొక్కిస్తూ ప్రాంచైజీలను ఏర్పాటు చేస్తున్నారని ఆయన చెప్పారు.దీనిపై రిషి శ్రీకాంత్ మాట్లాడుతూ ఢిల్లీలో గ్రాడ్యుయేషన్ చదువుకున్న తాను రోజ్ మిల్క్ వ్యాపారాన్ని మరింత విస్తరించాలని గత ఏడాది 45 ప్రాంచైజీలు ఏర్పాటు చేశామని,తమ బ్రాండ్ పేరు చెడగొట్టకుండా వారానికి ఒకసారి ఆ ప్రాంచైజీలను సందర్శిస్తామని చెప్పారు.75 సంవత్సరాలుగా తమ రోజ్ మిల్క్ ప్రజలకు నచ్చడానికి క్వాలిటీలో తాము రాజీ పడకపోవడమే కారణమని చెప్పారు.ఇప్పుడు అందరు మెయిన్ రోడ్డువరకు రాలేరుకనుక వారికి వీధుల్లో తిరిగేబళ్ళద్వారా రోజ్ మిల్క్ ఉత్పత్తులు ఇంటి వద్దకే పంపించడానికి 100 బళ్ళు (ఐస్ క్రీం సైకిల్ బళ్ళ మాదిరి) ఏర్పాటు చేసినట్లు రిషి శ్రీకాంత్ చెప్పారు.రోజ్ మిల్క్,బాదంమిల్క్,పిస్తా




విక్రయాలు తమదైన క్వాలిటీతో విక్రయించే ఏర్పాట్లు చేసినట్లు రిషి శ్రీకాంత్ వివరించారు.దేశ విదేశాల్లో తమ రోజ్ మిల్క్ కు గుర్తింపు తీసుకురావడమే తన లక్ష్యమని చెప్పారు.

# అప్పు తీర్చాలంటూ వేదింపులు

**మహిళ పురుగులు మందులు తాగి ఆత్మహత్యాయత్నం - రోజా పరిస్థితి విషమంగా ఉందని బంధువులు అవేదన - వేధింపులకు గురి చేస్తున్న వారి నుంచి తమ కుటుంబానికి రక్షణ కల్పించాలని కుటుంబ సభ్యుల ఆందోళన**




**-రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్** చీటీ అప్పులు వడ్డీతో సహా చెల్లించినప్పటికీ ఇంకా బాకీ ఉన్నావు అంటూ ఇల్లు, ఇంటి స్థలము, బంగారు నగలు బలవంతంగా స్వాధీనం చేసుకుని ఇంకా డబ్బులు ఇవ్వాలని రౌడీలతో వేధింపులకు గురి చేస్తున్న వారి నుంచి విసిగిపోయిన మహిళ ఆత్మహత్యయత్నం చేసుకున్న సంఘటన వెలుగు చూసింది. బాధితురాలు కుమార్తె రొక్కం ప్రవళిక, ఆమె బంధువులు తెలిపిన వివరాల ప్రకారం రాజమహేంద్రవరం వీరభద్రనగర్,రెల్లి వీధికి చెందిన రొక్కం రోజా చీట్లు వ్యాపారం చేసుకుని జీవిస్తున్నారు. ఈమె వీరభద్రనగర్ కు చెందిన గురుజు భాస్కరరావు,గురుజు శివ, ఎర్నాకుల పద్మ, నెట్టిమి గంగాధర్, నెట్టిమి సుగుణ, గేదెల గణేష్,రొక్కం వేణమ్మ లకు చీటీలకు సంబంధించి కొంత సొమ్ము చెల్లించవలసి ఉండగా వీరికి కొంత సొమ్ము చెల్లించింది. అయితే మిగిలిన సొమ్ము కోసం రొక్కం రోజా కు చెందిన ఇంటిని, స్థలం, ఆమె వద్ద ఉన్న బంగారు నగలు బలవంతంగా తీసుకున్నారని తెలిపారు. గురుజు శివ ఆరు లక్షలు ఇచ్చి,కోటి 8లక్షలు చెల్లించాలని చెక్కులు తీసుకొని బ్లాక్ మెయిలింగ్ చేస్తూ రౌడీలతో చంపిస్తామని వేధింపులకు గురి చేయడంతో మనస్థాపానికి గురి అయిన రొక్కం రోజా సోమవారం ఇంటి వద్ద పురుగులు మందులు తాగి ఆత్మహత్యాయత్నం పాల్పడింది. వెంటనే బంధువులు హుటాహుటిన రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఆమె పరిస్థితి విషమంగా ఉందని హాస్పిటల్ వైద్యులు ధృవీకరించారు. బాకీ చెల్లించినప్పటికీ ఇంకా డబ్బులు ఇవ్వాలని వేధిస్తున్న గురుజు భాస్కరరావు, గురుజు శివ,ఎర్నాకుల పద్మ, నెట్టిమి గంగాధర్, నెట్టిమి సుగుణ, గేదెల గణేష్,రొక్కం వేణమ్మ ల నుంచి తమ కుటుంబాన్ని రక్షించాలని రొక్కం రోజా,కుమార్తె ప్రవళిక ఆమె



బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# దళిత అధికారులపై ఇసుకాసురుల దాడి





**సీతానగరం విశ్వం వాయిస్ దినపత్రిక:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం ముగ్గుళ్ళ గ్రామంలో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీతానగరం మండలంలో తహసిల్దార్ రెండు టీం లతో నిఘా ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో శనివారం ముగ్గుళ్ళలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను వీఆర్వో చిన్ని వి ఆర్ ఏ మద్దాల దుర్గారావులు ఆపారు. వివరాలు అడగగా విధులలో ఉన్నటువంటి అధికారులపై పాలడుగుల రాము కులం పేరుతో దూషించి వారిని నిర్బంధించారు. అంతటితో ఆగకుండా వీఆర్ఏ పై దాడి చేసి ట్రాక్టర్ ను దౌర్జన్యంగా తీసుకొని పోయారు. దీనిపై వీఆర్ఏ గోసాల చిన్ని, వీఆర్ఏ మద్దాల దుర్గారావు సీతానగరం తహసిల్దార్ సూచనలతో పోలీస్ స్టేషన్లో వారు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు నిందితుడు పాలడుగు రాముపై ఎస్ సి, ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటు అక్రమ ఇసుక రవాణా పై కేసు నమోదు చేశారు. మరో కేసులో సుద్ద మెట్ట నుండి అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న లారీని అదుపులోకి తీసుకుని సీతానగరం పోలీసులకు అప్పగించారు. లారీని పోలీసులు స్టేషన్ కి తరలించారు.

## రమాబాయి భీమ్రావు అంబేద్కర్ 89వ వర్ధంతి



**కొవ్వూరు,విశ్వం వాయిస్ న్యూస్:** రమాబాయి భీమ్రావు అంబేద్కర్ 89వ వర్ధంతి సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ కొవ్వూరు నియోజకవర్గ అధ్యక్షులు గూడా సూర్య సందీప్ నివాళు లర్పించారు. ఆయన మాట్లాడుతూ మనుషులను మనుషులు గా గుర్తించని సమాజం నుంచి బిసి ఎస్సీ ఎస్టీలకు ఒక గుర్తింపు అందరితో సమానమైన హక్కులు ను కల్పించిన విశ్వ జ్ఞాని నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్కు అన్ని రకాల సహాయ సహకారాలను అందించే భారత సమాజ నిర్మాణంలో ముఖ్య పాత్రను వహించిన మహిళ అని కొనియాడారు.ఆమె 1906లో బైకుల్లాలో బాబా సాహెబ్ అంబేద్కర్ వివాహం చేసుకుంది. అంబేద్కర్ తన చదువుల కోసం విదేశాల్లో ఉన్నప్పుడు రమాబాయి కష్టాలను భరించి అతని లక్ష్యాన్ని సాధించడానికి ప్రోత్సహించింది. సుదీర్ఘ అనారోగ్యం తర్వాత రమాబాయి 1935లో తుది శ్వాస విడిచారుఅని అన్నారు.

## రౌతు సమక్షంలో దుంగ మంగ పుట్టినరోజు వేడుక





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** నగరంలోని ఆర్యాపురం శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం చైర్ పర్సన్ దుంగ మంగా దేవి పుట్టినరోజు వేడుక సోమవారం స్థానిక మంగళ వారపు పేటలో రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (రుడా) చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు సమక్షంలో జరిగింది.ఈ సందర్భంగా రౌతు మాట్లాడుతూ దుంగ మంగా దంపతులు వై.ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కి చేసిన సేవలను గుర్తు చేశారు. ఆమెకు పుట్టిన రోజు శు భాకాంక్షలు అందజేశారు.ఈ సందర్భంగా ఆమెకు స్వీట్ తినిపించి మంగ, సురేష్ దంపతులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ది ఇన్నీసు పేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు డైరెక్టర్ అందనాపల్లి సత్యనారాయణ ఉన్నారు.

# కందుకూరి వీరేశలింగం వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన ప్రముఖులు



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** హితకారిణి సమాజం ఆధ్వర్యంలో సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం 105వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే,రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాష్ రావు, ఏ.పి ఎన్.జి.ఓ మాజీ అధ్యక్షులు సంజీవ్ రావు, ప్రముఖ నాక్యచార్యులు డా. సప్పా దుర్గా ప్రసాద్, జనసేన పార్టీ నాయకులు జామి సత్యనారాయణ, ఎస్.కె.వి.టి డిగ్రీ కాలేజి ప్రిన్సిపాల్ రాజబాబు, తెలుగు విభాగాధిపతి డా. పి.వి.బి సంజీవ రావు తదితర నగర ప్రముఖులు స్థానిక ఆనంద గార్డెన్స్ నందు కందుకూరి దంపతుల సమాధుల వద్ద పుష్పాలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రౌతు మాట్లాడుతూ తెలుగు సమాజం యొక్క సామాజిక పునరుజ్జీవనం, వితంతు పునర్వివాహాలు, స్త్రీ విద్య, బాల్య వివాహాల నిర్మూలనలో కందుకూరి వీరేశలింగం కీలక పాత్ర పోషించారన్నారు. ప్రగతిశీల విలువలను పెంపొందించడానికి నవలలు, వ్యాసాలు మరియు నాటకాలతో తెలుగు సాహిత్యానికి గణనీయమైన కృషి చేశారని తెలిపారు. హితకారిణి సమాజం సహాయ కమిషనర్ మరియు కరస్పాండెంట్ సింగం రాధా మాట్లాడుతూ ఆయన స్థాపించిన హితకారిణి సమాజం కందుకూరి వారసత్వాన్ని కొనసాగిస్తూ సామాజిక సంస్కరణ, లింగ సమానత్వం మరియు మహిళా సాధికారతకు కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా సుమారు 300 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్.కె.ఆర్ ఎం.బి.ఏ,డి.ఈ.డి మహిళా కళాశాలల సిబ్బంది పాల్గొన్నారు.



# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

మంగళవారం
మే / 28/ 2024





www.viswamvoice.com



# అనుకూలమా.. ప్రతికూలమా

- పోలింగ్ జరిగి రెండోవారం గడచినా కొనసాగుతున్న సమీక్షలు
- నియోజకవర్గాల వారీగా అంచనాలపై ఆరా
- ఎంపీ అభ్యర్థులకు క్రాస్ ఓటింగ్
- అభ్యర్థుల్లో టెన్షన్.. టెన్షన్

**కేడర్ అంచనాలు కాస్తంగా ఎక్కువగా కనిపిస్తున్నా అభ్యర్థులు మాత్రం సొంతంగా వేసే అంచనాలు, లెక్కలు అన్నీ ఇప్పటి వరకు ఇంకా పక్కాగా తేల లేదు. గెలుపు, ఓటమిలను పక్కనపెట్టి మెజారిటీ ఎంతనేదే అభ్యర్థుల అసలు లక్ష్యంగా కనిపిస్తోంది. ఆ దిశగానే పోలింగ్ ముగిసి రెండోవారం గడుస్తున్నా ఇంకా పక్కాగా లెక్క తేలలేదు. కేవలం తాము వేసుకున్న అంచనాల ప్రకారం ఆయా ప్రాంతాల్లో సానుకూలత, వచ్చే మెజార్టీ మాత్రమే లెక్కించగలిగారు. కొంత మంది ముఖం చాటేసి ఏ రూపంలో నష్టపరిచింది కూడా లెక్క కట్టేశారు.**



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పోలింగ్ నాడు విజేత ఎవరో.. ఓటమి చెందేది ఎవరో.. టూకీగా ఓ లెక్కకు వచ్చింది. అయినా గడిచిన 15 రోజులుగా తాము పోటీచేసిన నియోజకవర్గాల్లో అటు వైసీపీ, టీడీపీ రెండు పదేపదే బూత్‌ల వారీగా తమ బలాబలాలను క్షేత్రస్థాయిలో ఆరా తీశాయి. ఏ ఏ గ్రామాల్లో తమకు సానుకూలత వచ్చింది. ఫలితంగా ఎంత మెజార్టీ వస్తుంది? అనే అంచనాలు ఒకరు, మరెన్ని గ్రామాల్లో తమ అంచనాలు తల్లకిందులయ్యాయి.. వచ్చే మైనస్ ఎంత? అని ఆరా తీయటంలో ఇంకొకరు? బిజీబిజీగా ఉన్నారు. కూటమి పక్షాన క్షేత్రస్థాయిలో క్యాడర్ మాత్రం ఓటరు నాడి తమ వైపే ఉందని, ఏ మాత్రం డోకా లేకుండా కచ్చితమైన మెజారిటీ వస్తుందని, ఇప్పుడు తమ పరిధిలోనే లెక్కకట్టి అభ్యర్థులకు చేరవేశారు. కొంచెం తేడా పాడా వచ్చినా మెజారిటీ ఖాయమనే రీతిలోనే వీరంతా ఇప్పటికే తమ నివేదికల్లోనూ పేర్కొంటున్నారు. ఎన్నికల ప్రక్రియ ఆరంభమైన దగ్గర నుంచి పోలింగ్ ముగిసేంత వరకు ఎన్నికల ప్రక్రియలో గెలుపు ఓటమిలు నిర్దేశించే క్రమంలో ప్రతి నియోజకవర్గానికి వేళ్ల మీద లెక్కించే కొందరు నేతలు ఉంటారు. ఈసారి పొద్దుపోయే వరకు మహిళా ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్‌లో పాల్గొనటం, పొరుగు ప్రాంతాల నుంచి వేలాది మంది నియోజక వర్గాలకు చేరి తమ ఓటు హక్కును వినియోగించుకోవడం, ఇప్పటి వరకు సైలెంట్‌గా ఉన్న మరికొన్ని వర్గాలు ఎవరూ ఊహించని రీతిలో పోలింగ్ కేంద్రాలకు తరలి రావడం ఈ పరిణామాలను ఇప్పటికే క్షుణంగా అధ్యయనం చేశారు. పిఠాపురం, కాకినాడ రూరల్ నియోజక వర్గాలలో పోటీ నువ్వా నేనా అన్నట్లుగా ఆది నుంచి పోలింగ్ వరకు సాగింది. ఓటర్లు రెండు వైపులా అనుకూలంగా మొహరించారు. వీరు కాక తటస్తులు, రైతు వారి వర్గం, మహిళలు ఇక ఏ వైపు మొగ్గు చూపారు అనేది ప్రతి ఊరి నుంచి లెక్క కడుతున్నారు. ఎందుకనంటే అత్యంత కీలకమైన ఈ నియోజక వర్గాలలో నువ్వా నేనా అనే విధంగా ఎన్నికలు సాగటంతో ఇక్కడ అంచనాలకు వచ్చేందుకు సీనియర్లు ఇప్పటికే ఆ పనిలో నిమగ్నమై ఉన్నారు. ఇంకోవైపు కూటమి పక్షాన మూడు పార్టీలకు చెందిన కేడర్ ఏకపక్షంగా పోలింగ్‌లో పాల్గొన్నారా? లేక ఎవరైనా పక్కచూపులు చూశారా? ఈ కారణంగా నష్టం జరిగిందా? అనే దానిపై ఇప్పుడు ఈ 15 రోజులు ప్రత్యేక అధ్యయనమే చేశారు. ఎందుకనంటే ఆది నుంచి ఓటు బదిలీ సక్రమంగా సాగితేనే కూటమికి అనుకూలత మరింత పెరుగుతుందని, ఆ దిశగానే ముందు నుంచి అన్ని ప్రయత్నాలు నేతలు చేసినా కిందిస్థాయి కేడర్ అనుగుణంగా స్పందించింది లేనిది అన్ని నియోజక వర్గాల్లోనూ ఎక్కడికక్కడ అంతర్గత ఆరా తీస్తూ వచ్చారు. అభ్యర్థులు ఎక్కడికక్కడేఎన్నికల సమరాంగణంలో 180 రోజులపాటు తీరిక లేకుండా సీట్లు ఖరారు వరకు ఎత్తులు, పైఎత్తులతో అన్ని పార్టీలు నిమగ్నం అయ్యాయి. పోలింగ్ జరిగేంత వరకు చివరి అంకంలో అనుకూలతలు, వ్యతిరేఖత లెక్క కట్టడంలో పోటీ చేసిన అభ్యర్థులు తమకు స్పష్టమైన సంకేతాలు వచ్చేలా క్షేత్రస్థాయిలో ఆరా తీసి మరి అంకెలు కూడారు. ఓ వైపు కూటమి అభ్యర్థులు కాకినాడ లోక్‌సభ స్థానం పరిధిలో తమదే పైచేయి కాగలదని, ఇప్పటికే ఓ అంచనాకు వచ్చారు. మెజార్టీలు క్యాడర్ ఆశించినట్లు ఉంటే ఆసాంతం ఫలితాలు ఏకపక్షమేనని అభ్యర్థులు భావిస్తున్నారు. లేదా మెజారిటీ మొదటి రౌండ్ నుంచి అరకొరసాగితే పరిస్థితి ఇంకో రకంగా ఉంటుందని, వైసీపీ అభ్యర్థులు భావిస్తున్నారు. కాకినాడ లోక్‌సభ స్థానం పరిధిలోని పిఠాపురం, కాకినాడ రూరల్ నియోజక వర్గాలపైనే ఎక్కువ మంది బెట్టింగ్‌లకు దిగుతున్నారు. ఒకటికి రెండు పెంచి మరీ ఇస్తామంటూ ఎవరైనా సిద్ధమా అంటూ ప్రేరేపిత కామెంట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బలం, బలహీనతలపై ఇంకోసారి సరిచూసుకునే క్రమంలో అభ్యర్థులంతా ఉన్నారు. ప్రత్యేకించి టీడీపీ సీనియర్లు అంతా ఇప్పటికే నలుదిక్కులా అంచనా వేసి నమోదైన పోలింగ్ శాతాన్ని పరిగణనలోకి తీసుకుని గ్రామాల వారీగా తమ అనుకూలతలను ఇప్పటికే అభ్యర్థులకు చేరవేయటం, దీనిపైనే ఇప్పుడు తుది కసరత్తులో అభ్యర్థులంతా ఉన్నారు. వాస్తవానికి పోలింగ్ ముగిసిన వెంటనే పోటీ చేసిన అభ్యర్థులంతా తమకు తోచిన ప్రాంతాలకు వెళ్ళి కొన్నాళ్ళు సేద తీరుతారు. కాని అర డజను మంది అభ్యర్థులు మినహా మిగతా వారంతా ఎక్కడికక్కడ నియోజక వర్గాల్లోనే మకాం వేశారు. అసెంబ్లీ, పార్లమెంట్‌కు ఒకే దఫా ఎన్నికలు జరిగినందున ఎమ్మెల్యే అభ్యర్థికి ఓటు వేసిన వారంతా సమాంతరంగా ఎంపీ అభ్యర్థిని బలపరిచారా ? లేక ? క్రాస్ ఓటింగ్‌కు దిగారా ? అన్నది ఇప్పుడు ప్రత్యేకంగా చర్చ జరుగుతోంది. దీని దరిమిలా నియోజకవర్గాల్లో ఎంపీ అభ్యర్థుల బలా బలాలను, అంచనా వేస్తున్నారు. ఎందుకనంటే ఓసీ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులనే అటు వైసీపీ, ఇటు కూటమి రంగంలోకి దింపాయి. వైసీపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ స్వల్ప వ్యవధిలోనే నియోజకవర్గాల్లో దూసుకు వెళుతున్నారు. ఎక్కడ ఏ వివాదం లేకుండా కొందరి కోర్కెలను తీర్చారు. మరికొందరిని ప్రసన్నం చేసుకుని భద్రత కూడకట్టుకునే ప్రయత్నం లోనూ ఆయన సఫలీకృతం అయ్యారు. బీసీ ఓటర్లను ప్రత్యేకంగా సునీల్ ఆకర్షించగలిగారని వైసీపీ ఒక అంచనాకు వచ్చింది. వైసీపీకు చాలాచోట్ల మైనార్టీలు, ఇతర వర్గాలు మొగ్గు చూపారని, బీజేపీపై వ్యతిరేఖత కలిగిన ఓటర్లు అంతా ఆ వైపుకే కదిలారని చెబుతున్నారు. పైగా కాకినాడ పార్లమెంట్ నుంచి మూడుసార్లు పోటీ చేసి ఓడిన.. నాలుగో సారి సొంత మేనిఫెస్టో 400 కోట్లతో 400 గ్రామాలు అభివృద్ధి, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు వగైరా కల్పిస్తానంటూ పోటీలో ఉన్న చలమలశెట్టి సునీల్ కు ఆ వర్గం ఈ వర్గం, ఆ మతం ఈ మతం, ఆ కులం ఈ కులం, ఆ పార్టీ ఈ పార్టీ అని తేడా లేకుండా ప్రజల్లో సానుభూతి పెరగడంతో క్రాస్ ఓటింగ్ జరిగిందని, ఈసారి కచ్చితంగా సునీల్ గెలుపు ఖాయమని వైఎస్సార్ సీపీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. కూటమి అభ్యర్థి తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ కు 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఐదు అంకెలు తగ్గకుండా కూటమి అసెంబ్లీ అభ్యర్థులకు మెజార్టీ వస్తుందని, సమాంతరంగా అంతే మొత్తంలోనూ కొంచెం అటు ఇటుగా ఎంపీ అభ్యర్థికి ఓట్లు పడ్డాయని లెక్కకట్టారు. ఎంపీ కూటమి అభ్యర్థి తంగేళ్ల వైపే సానుకూలత ఉందని, ఇప్పటికే ఓ అంచనాకు వచ్చారు. ఏది ఏమైనా జూన్ 4 వరకూ ఓటర్ల నిర్ణయం కోసం వేచి చూడాల్సిందే.

## అమ్మవారి హుండీ చోరీచేసిన
# కేటుగాడు

### కాకినాడ అమ్మవారి ఆలయంలో ఘటన
### లోపలికి వచ్చాడు.. దర్జాగా ఎత్తుకెళ్లాడు



**కాకినాడ విశ్వంవాయిస్ న్యూస్:** ఆలయాల్లోని హుండీల్లో డబ్బులు దోచేసే దొంగల్ని మనం చాలామందని చూసి ఉంటా. కానీ ఈ దొంగ మాత్రం వెరైటీ.. అందరు దొంగలు రాత్రివేళల్లో ఆలయంలోకి చొరబడి హుండీ తాళాలు పగలగొట్టి చోరీలకు పాల్పడితే.. కానీ ఈ దొంగ మాత్రం స్టైల్ మార్చాడు. పట్టపగలు, అందులో మిట్ట మధ్యాహ్నం దర్జాగా హుండీని భుజాన వేసుకుని వెళ్లిపోతున్నాడు. ఈ సీన్ మొత్తం ఆలయంలో సీసీ కెమెరాలో రికార్డైంది.

ప్రధానాంశాలు:

అమ్మవారి ఆలయంలోకి ఓ వ్యక్తి దర్జాగా అక్కడికి వచ్చాడు. అమ్మవారికి నమస్కరిస్తున్నట్లు నటించాడు.. కొద్దిసేపు అక్కడే అటూ ఇటు తిరిగాడు. కొద్దిసేపు అక్కడ మెట్లపై కూర్చున్నాడు.. ఎవరూ రావడం లేదని నిర్ధారించుకున్న తర్వాత వెంటనే వచ్చిన పని ముగించుకుని వెళ్లాడు.. అయితే పక్కన సీసీ కెమెరాలో మొత్తం రికార్డైంది. కాకినాడలోని ఆలయంలో ఈ నెల 20న చోరీ జరగ్గా.. సీసీ ఫుటేజ్‌తో ఇప్పుడు బయటపడింది. పట్టపగలు, మెయిన్ రోడ్డు పక్కనే ఉన్న ఆలయంలోకి వెళ్లి.. దర్జాగా హుండీని భుజాన వేసుకుని వెళ్లిపోయాడు. అరటిగెలను మూటకట్టినట్టు.. హుండీని గోనెసంచిలో మూటకట్టి అత్తారింటికి వెళ్తున్నట్టు వెళ్లాడు.

కాకినాడలోని సంజయ్ నగర్‌లో అమ్మవారి ఆలయం రోడ్డుకు ఆనుకుని ఉంది. ప్రతి రోజూ భక్తులు వచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తుంటారు. ఈ క్రమంలో అమ్మవారి హుండీని ఎవరో ఎత్తుకెళ్లారు.. ఆలయ నిర్వాహకులకు అనుమానం వచ్చి సీసీ ఫుటేజ్ చెక్ చేస్తే చోరీ వ్యవహారం బయటపడింది. ఈ నెల 20న ఓ వ్యక్తి అమ్మవారి గుడి దగ్గరకు వచ్చాడు. బయట చక్కగా చెప్పులు వదిలేసి.. గుడిలోపలికి వెళ్లి అమ్మవారికి మొక్కాడు. ఆ తర్వాత బయటకు వెళ్లి మెట్లపై కూర్చున్నాడు. మళ్లీ లోపలికి వచ్చాడు.. మళ్లీ బయటకు వెళ్లి కూర్చున్నాడు.

రెండు, మూడుసార్లు అలా చేసిన తర్వాత ఆ వ్యక్తి నేరుగా ఆలయంలోకి వెళ్లాడు. రోడ్డుపై వచ్చీపోయే వారిని బాగా గమనించాడు. రోడ్డు మీద పెద్దగా ఎవ్వరూ లేని సమయంలో గుడిలోపలికి వెళ్లి హుండీని ఒక గోనెసంచిలో మూటకట్టాడు. హుండీని భుజంపై పెట్టుకుని దర్జాగా బయటకు వచ్చాడు.




ఏమీ తెలియనట్లుగా అక్కడి నుంచి మెల్లిగా జారుకున్నాడు.. ఇంత జరిగినా చుట్టూ ఎవరూ పట్టించుకోలేదు. దొంగ ఆలయంలోకి రావడం.. బయట కూర్చోవడం.. ఆ వెంటనే హుండీని ఎత్తుకెళ్లడం సీసీ కెమెరాలో రికార్డైంది. సీసీ ఫుటేజ్‌లో ఉన్న తేదీని బట్టి ఈ నెల 20న చోరీ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. మధ్యాహ్నం 12 గంటల 50 నిమిషాల సమయంలో జరిగింది. అర్చకుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా దొంగను పట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు.

# పిఠాపురంలో స్టిక్కర్ల వార్




**పిఠాపురం, విశ్వం వాయిస్ న్యూస్:** పిఠాపురంలో స్టిక్కర్ల వార్ కాకరేపుతోంది. స్థానికంగా కొంత మంది జనసేనకు చెందిన వారు తమ బైక్లు, కార్లు, ఆటోలపై 'మా ఎమ్మెల్యే పవన్' అంటూ రాయించు కుంటున్నారు. అటు వైసిపి అభిమానులు మాత్రం 'డిప్యూటీ సీఎం వంగా గీత' అంటూ స్టిక్కర్లు వేసుకుంటున్నారు. ఎన్నికల ఫలితాలకు ముందే ఇరు పార్టీల నుంచి అభిమానం పీకే చేరడంతో మరోసారి పిఠాపురం వార్తల్లో నిలిచినట్లయింది.. ఎవరి నమ్మకంతో వాళ్లు స్టిక్కర్లు వేసుకొని హడావిడి చేస్తున్నారు...




## కౌంటింగ్ సూపర్‌వైజర్లు, అసిస్టెంట్ మరియు
# మైక్రో అబ్జర్వర్‌లకు మొదటి రౌండ్ శిక్షణ

- కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలి.
- ఎన్నికల ఫలితాలు ప్రకటనలో కౌంటింగ్ సిబ్బంది పనితీరు కీలకం
- విధుల్లో భాగంగా సంయమనం పాటించాలి
- కలెక్టర్,ఎన్నికల అధికారి డా. మాధవీలత



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జిల్లాలో కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి డా. మాధవీలత ఆదేశించారు. సోమవారం స్థానిక శ్రీ వెంకటేశ్వర ఆనం కళా కేంద్రంలో కౌంటింగ్ సూపర్‌వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్‌లకు జూన్ 4వ తేదిన నన్నయ్య యూనివర్సిటీలో నిర్వహించు కౌంటింగ్ ప్రక్రియ పై అందిస్తున్న శిక్షణా కార్యక్రమం కలెక్టర్, జిల్లా ఎన్నిక అధికారి డా.కే మాధవీలత అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డా.కే.మాధవీలత మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు -2024 కౌంటింగ్ విధులు నిర్వహించే అధికారులు ఎటువంటి తప్పిదాలు లేకుండా సమర్దవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ పారదర్శకంగా పకడ్బందీగా జరగాలని,ఏ చిన్న పొరపాటుకు తావివ్వరాదన్నారు. కౌంటింగ్ హాల్లోకి మొబైల్ ఫోన్లు అనుమతించబడవన్నారు. సిబ్బందికి శిక్షణ కార్యక్రమంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలు పై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. జిల్లాలో ఓట్ల లెక్కింపు కౌంటింగ్ కేంద్రాలను వివిధ బ్లాక్ లలో ఏర్పాటు చేశామని తెలిపారు. అసెంబ్లీ పార్లమెంటు సెగ్మెంట్ల వారీగా ఓట్ల లెక్కింపు పక్కాగా జరిగేలా పర్యవేక్షణ ఉంటుందన్నారు. కౌంటింగ్ ఉదయం 8:00 గంటలకు ప్రారంభమవు తుందని, నిర్ణీత సమయానికి ఓట్ల లెక్కింపు ప్రారంభించాలన్నారు. ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా ఎన్నికల సంఘం నిబంధనలు పాటించాలని సూచించారు. ఓట్ల లెక్కింపు సమయంలో ఈవీఎంలలో ఏదైనా సాంకేతిక సమస్య తలెత్తితే సంబంధిత నిపుణులు అందుబాటులో ఉండి సరి చేస్తారని తెలిపారు. ఎటువంటి ఘటనలు చోటు చేసుకున్న ఆసందర్భాల్లో సంయమనం పాటించాలని కోరారు. ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా అన్ని సెగ్మెంట్లలో ఓట్ల లెక్కింపుకు ప్రతి హాల్‌లో 14 టేబుళ్లు ఏర్పాటు చేస్తున్నామని, రౌండ్ల వారీగా కౌంటింగ్ జరుగుతుందని తెలిపారు. ప్రతి టేబుల్‌కు ఒక మైక్రో అబ్జర్వర్, కౌంటింగ్ సూపర్వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్ ఉంటారన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో పారదర్శకంగా కౌంటింగ్ జరగడంలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర చాలా కీలకమైందన్నారు. మైక్రో అబ్జర్వర్లు రౌండ్ వారీగా ప్రతి రిపోర్ట్‌ను కేంద్ర ఎన్నికల కమిషన్ నియమించిన ఎన్నికల అబ్జర్వర్లకు ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియలో ఏ సమస్య ఉన్నా అందుబాటులో ఉంచిన ఏఆర్వోకు తెలపాలని సూచించారు. కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించి అన్ని విషయాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. నిబంధనలను పాటిస్తూ, పూర్తి పారదర్శకంగా నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. కౌంటింగ్ హాల్‌లో ఉండే ఏర్పాట్లు, కౌంటింగ్ ప్రక్రియలో పాటించాల్సిన ఆయా విషయాలపై పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఎలక్ట్రానిక్ మెషిన్ కౌంటింగ్‌కి సంబంధించిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా వీవీ ప్యాట్ స్లిప్పుల కౌంటింగ్, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కు సంబంధించిన ఆయా ప్రక్రియను వివరించారు. కౌంటింగ్ సిబ్బంది ప్రతి ఒక్కరు జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని కోరారు. కౌంటింగ్‌కు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. శిక్షణా సమావేశానికి ఏడు నియోజక వర్గాల పరిధిలో ఉన్న మొత్తం 1100 మంది పాల్గొన్నారు. ఓట్ల లెక్కింపు కార్యాచరణ ప్రణాళిక : ఉదయం 5 గంటలకు నుంచి కౌంటింగ్ సిబ్బంది టేబుల్స్ కేటాయింపు ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని, ఆరు గంటల నుంచి ఉ.6.30 లోగా కౌంటింగ్ సిబ్బంది విధులకు రిపోర్ట్ చేయాలన్నారు. స్వల్ప విరామం తరువాత ఉదయం 7.30 నుంచి 7.45 వరకు పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్ నుంచి కౌంటింగ్ కేంద్రంకు తరలింపు చేయనున్నట్లు తెలిపారు. ఉదయం 8 గంటలకి ఈటిపీబీఎస్ , పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రారంభం చేయాలనీ, ఉదయం 8.30 నుంచి ఈ వి ఎమ్ యూనిట్స్ లలో పోలైన ఓట్లు లెక్కింపు ప్రారంభం చేయనున్నట్లు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్‌లను నిర్వహించడం, ఎలక్ట్రానిక్‌గా ట్రాన్స్‌మిటెడ్ పోస్టల్ బ్యాలెట్ సిస్టమ్ (ఈ టి బీ పి ఎస్), ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్‌లు (ఈ వి ఏం) మరియు ఓటర్ వెరిఫైబుల్ పేపర్ ఆడిట్ ట్రైల్స్ (వి వి ప్యాడ్ ట్రయల్స్) వంటి వివిధ అంశాలను కవర్ చేసిందన్నారు. చట్టపరమైన నిబంధనలు, టేబుల్ లేఅవుట్‌లు, కౌంటింగ్ టేబుల్‌లోని అధికారుల విధులు మరియు కౌంటింగ్ సూపర్‌వైజర్‌లు, అసిస్టెంట్ మరియు మైక్రో అబ్జర్వర్‌ల పాత్రలు ముఖ్య అంశాలలో ఉన్నాయిని, ఓటు గోప్యతను కాపాడుకోవడం యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు మరియు ఈ వి ఏం మరియు పోస్టల్ బ్యాలెట్ గణనను ప్రారంభించ డానికి ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు గురించి వివరించారు. అదనంగా, ఫారమ్ 13 %ూ%, 13బి,13 %జ% మరియు 17 %జ% లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్ మాట్లాడుతూ , ఓటు హక్కు యొక్క గోప్యత పాటించడం అత్యంత




ప్రాధాన్యత కలిగి ఉందని తెలిపారు. ఉల్లంఘనకు పాల్పడిన వారిపై మూడు నెలల జైలు శిక్ష, పరిహారం లేదా రెండు విధించే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాజమండ్రి సిటీ, రూరల్ నియోజక వర్గ పరిధిలో పోస్టల్ బ్యాలెట్ ఎక్కువ స్థాయిలో రావడం వల్ల ప్రత్యేకంగా కౌంటింగ్ ప్రక్రియ చేపట్టామని, మిగిలిన ఐదు నియోజక వర్గాల పోస్టల్ బ్యాలెట్ లో ఆయా అసెంబ్లి నియోజక వర్గాల కౌంటింగ్ కేంద్రాలలో చేపట్టనున్నట్లు తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియపై మాస్టర్ ట్రైనీలు, ఎం.దివాకర్, ఎం. రామకృష్ణ, టి సూర్యచంద్ర రావు, పవర్ పాయింట్ ప్రజెంటే షన్ ద్వారా వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నియోజక వర్గం ఆర్. ఓ.లు రాజమండ్రీ రూరల్ ఆర్వో జె సి - ఎన్. తేజ్ భరత్,రాజమండ్రి అర్బన్ ఆర్వో, మునిసిపల్ కమిషనర్ కే. దినేష్ కుమార్, కొవ్వూరు ఆర్వో,సబ్ కలెక్టర్ అశు తోష్ శ్రీవాత్సవ్ , డి ఆర్వో జీ. నరసింహులు, రాజానగరం ఆర్వో/ ఆర్డీఓ ఏ. చైత్ర వర్షిణి, గోపాలపురం ఆర్వో - కె ఎల్ శివజ్యోతి,అనపర్తి ఆర్వో ఎమ్. మాధురీ, నిడదవోలు ఆర్వో ఆర్.వి.రమణా నాయక్ , రాజమండ్రీ పార్లమెంటు సహాయ రిటర్నింగ్ అధికారి -ఎస్.డి.సి. ఆర్.కృష్ణా నాయక్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు ఎమ్. భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# నేడు పనులు వేగవంతం చేయండి

## పనుల ప్రగతిని సమీక్షించిన ఏఎంవో రాంబాబు



**కపిలేశ్వరపురం, విశ్వం వాయిస్ న్యూస**

:మనబడి నాడు%-%నేడు పనులను వేగవంతం చేయాలని సమగ్ర శిక్షా ఏఎంవో పి.రాంబాబు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. మండల విద్యా శాఖ కార్యాలయంలో మండల విద్యాశాఖాధికారి కె.తాతారావు అధ్యక్షతన సోమవారం నాడు%-%నేడు రెండవ దశ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ వచ్చే నెల 12న పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అదనపు తరగతి గదులు, టాయిలెట్స్, మేజర్ అండ్ మైనర్ పనులు, కిచెన్ షెడ్ తదితర పనులను సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పూర్తి చేసిన పనులను ఎప్పటికప్పుడు సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ సహకారంతో అప్‌లోడ్ చేయాలన్నారు. ఈ సందర్భంగా పలువురు హెచ్‌ఎంలు మాట్లాడుతూ సిమ్మెంట్, ఇసుక కొరత ఉందని, అలాగే నిధుల కొరత కారణంగా పనుల ప్రగతిలో జాప్యం ఏర్పడుతుందని తెలిపారు. సమావేశంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్ సురేష్, సిఆర్ఎంటిలు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ఉన్నారు. 27ఫొటో రైట్ అప్ : కపిలేశ్వరపురం మండల విద్యాశాఖ కార్యాలయంలో నాడు%-%నేడు పనులపై సమీక్ష చేస్తున్న ఏఎంవో రాంబాబు

# అనాథ, పేద పిల్లలకు పౌష్టికాహార పంపిణీ

- బ్రైట్ స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు నిరుపమానం





**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:**

స్థానిక ၂హేంద్రవరం రూరల్ కొంతమూరు గ్రామంలో బ్రైట్ స్వచ్ఛంద సేవా సంస్థ హెచ్.ఐ.వి పాజిటివ్ పిల్లల కొరకు ప్రతి నెల నిర్వహిస్తున్న పౌష్టికాహార పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈనెల ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఉద్దేశించి సంస్థ కార్యదర్శి తాతపూడి జయశ్రీ మాట్లాడుతూ బ్రైట్ స్వచ్ఛంద సేవా సంస్థ ఈనెల రాజమహేంద్రవరం కొంతమూరు గ్రామంలో గల కార్యాలయంలో అనాధ పేద పిల్లల పౌష్టికాహార పంపిణీ కార్యక్రమానికి బ్రైట్ స్వచ్ఛంద సేవ సంస్థ వారు ఆర్థిక సహాయం చేశారని ఆమె పేర్కొన్నారు. మరింతమంది దాతలు వీరిని స్ఫూర్తిగా చేసుకుని ఈకార్యక్రమానికి విరాళాలు అందించాలని పుట్టినరోజు పెళ్లిరోజు వేడుకలను తమ కుటుంబ సభ్యులతో బంధువులతో స్నేహితుల తో కలిసి ఇటువంటి వారి మధ్య జరుపుకొని వీరికి సహాయం చేయాలని తద్వారా ఈ పేద పిల్లలకు తగిన పౌష్టికాహారం అందించేవారు అవుతారని వారు పిలుపునిచ్చారు. పౌష్టికాహార లో భాగంగా పిల్లలకు గోధుమ, రవ్వ, బెల్లం,గ్లూకోజ్ పొట్నాల పప్పు అటుకులు వంటి తదితర ఆహార పదార్థాలను ఆమె సమస్త ప్రతినిధులతో కలిసి పిల్లలకు పంపిణీ చేయడం జరిగింది. జయశ్రీ మాట్లాడుతూ వారిలో వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తద్వారా ఎయిడ్స్ బారిన పడిన పిల్లలు ఎయిడ్స్ వ్యాధిని కొంతవరకు ఎదుర్కోగలుగుతారని ఆమె అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో సమస్త ప్రతినిధులు సి.హెచ్ ప్రదీప్ కుమార్, మురళి, మరియు వై.ఆర్.జి చైల్డ్ కేర్ ఫెసిలిటేటర్స్ భారతి స్థానిక ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# పెట్రోల్ బంకులు నాణ్యత ప్రమాణాలు పాటించాలి

- డిసిపిసి సభ్యులు గొట్టిముక్కల అనంతరావు



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**

నగరంలోని గోకవరం బస్ స్టాండ్ వద్దగల భారత్ పెట్రోల్ బంక్ సిబ్బంది పై ఫిర్యాదు నేపథ్యంలో జిల్లా వినియోగదారుల రక్షణ మండలి సభ్యులు గొట్టిముక్కల అనంతరావు సోమవారం సందర్శించారు.పెట్రోల్ బంక్ లో వినియోగదారులను సిబ్బంది తరచుగా మోసంచేస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చాయని, సిబ్బంది పై చర్యలు చేపట్టాలని బంక్ మేనేజర్ ను కోరడం జరిగిందని అనంతరావు తెలిపారు. వినియోగదారులకు అసౌకర్యం కలిగించవద్దని సిబ్బందికి సూచించారు. అనంతరం ఫ్యూయల్ గన్స్, సౌకర్యాలను పరిశీలించారు. విజిలెన్స్ కమిటీ సభ్యులు ధర్నాలకోట వెంకటేశ్వరరావు, బంక్ మేనేజర్ ఈశ్వర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘాట్ రోడ్ లో ఇరుక్కున్న భారీ వాహనం

ఆదివారం సాయంత్రం నుండి-ప్రయాణికుల నరకయాతనొ-గంటలకొద్దీ నిలిచిపోయిన వాహనాలు--లినాలుగు రాష్ట్రాల మధ్య స్తంభించిన రాకపోకలు-సోమవారం సాయంత్రానికి లిభారీ క్రేన్ ను రప్పించి రహదారిని క్లియర్ చేసిన పోలీసులు





**చింతూరు,విశ్వం వాయిస్ న్యూస్:**

చింతూరు నుండి మారేడుమిల్లి వెళ్లే ఘాట్ రోడ్లో ఆదివారం సాయంత్రం నుండి ఒక భారీ వాహనం ఇరుక్కోవటంతో రాకపోకలు స్తంభించిపోయాయి. దీంతో రాజమండ్రి వెళ్లాల్సిన వాహనాలు, రాజమండ్రి నుంచి ఛత్తీస్గఢ్, ఒరిస్సా, తెలంగాణ రాష్ట్రాలకు వెళ్లాల్సిన వందలాది వాహనాలు ఎక్కడకక్కడే నిలిచిపోయాయి. వివరాల్లోకి వెళితే గుజరాత్ నుండి రాజమండ్రి సమీపంలోని ఆయిల్ కంపెనీ కి వెళ్లాల్సిన భారీ వాహనం సాంకేతికంగా ఈ రూట్లో దగ్గరగా అనిపించడం వల్ల ఘాట్ రోడ్డుకి వచ్చింది. ఎదురుగా మోటార్ సైకిల్ వచ్చేసరికి సడన్గా బ్రేక్ వేయడం తో లారీ అడ్డం తిరిగింది. సుమారు 30 టన్నుల బరువుగల లారీ (ఎన్ ఎల్01హెచ్4004)18 చక్రాలతో వెళుతుంది. ఘాట్ రోడ్లో ఇలాంటి పరిస్థితులు సంభవించినప్పుడు వాటంతట అవే సర్దుకుంటాయన్న భావంతో ఎటు వాహనాలు అటు నిలిచిపోయాయి. ఎన్నికల కోడ్ ఉండటం, ఆదివారం రావడంతో అధికారులు ఎవరు పట్టించుకోలేదు. ఆదివారం సాయంత్రం సుమారు నాలుగు గంటల ప్రాంతం నుండి ఈ విధమైన వాహనాలు ఎక్కడకక్కడే నిలిచిపోయాయి. రాజమండ్రి నుంచి ఒరిస్సా, ఛత్తీస్గఢ్, తెలంగాణకు రావాల్సిన బస్సులు, లారీలు ,టాక్సీలు ఎక్కడకిక్కడ నిలిచిపోయాయి. నట్టడ విలో మంచినీరు దొరకక ప్రయాణికులు అల్లాడిపోయారు. స్పందించిన చింతూరు విలేకరులు, బిస్కెట్ ప్యాకెట్లు, మంచినీళ్ల ప్యాకెట్లు, మారేడుమిల్లి పోలీస్ అధికారులు పులిహోర పొట్లాలు, మంచినీరు ప్రయాణికులకు సోమవారం అందించారు. మోటార్ సైకిల్ తప్ప ఏ వాహనం రాకపోకలు జరగలేదు. కాలినడకన సోమవారం నడిచి వెళ్లారు. భారీ



క్రేన్ వస్తే తప్ప ఆ వాహనం కదలదు. జెసిబి సహాయంతో కొండవైపు కొంతమేరకు మట్టి తవ్వితే టాటా మ్యాజిక్కులు, ఆటోలు, చిన్న చిన్న వాహనాలు వెళ్లే అవకాశం ఉంది.. ఘాటి నుండి అధికలోడుతో భారీ వాహనాలు వెళ్లకుండా ఇటు చింతూరు, అటు మారేడుమిల్లి పోలీస్ స్టేషన్ వద్ద వాహనాలను నియంత్రిస్తే ఇలాంటి రహదారి బంద్ కాకుండా ఉంటుంది. సోమవారం సాయంత్రం సుమారు నాలుగు గంటల నుండి చింతూరు -మారేడుమిల్లి పోలీసు అధికారులు క్రేన్ రప్పించి రోడ్డుకి అడ్డంగా ఉన్న భారీ వాహనాన్ని తొలగించడంతో రహదారి క్లియర్ అయింది. దీంతో ప్రయాణికులు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చింతూరు- మారేడుమిల్లి ఘాట్ రోడ్డులో భారీ వాహనాలను అనుమతి లేకుండా చూస్తే రాకపోకలు అంతరాయం లేకుండా ఉంటుంది.

## మారుతున్న వ్యవసాయ పరిస్థితులు అనుగుణంగా

# కొత్త సాంకేతికను అనుసరించాలి



**కొత్తపేట ఆలమూరు మే 27. విశ్వం వాయిస్ న్యూస్.**

వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించేందుకు రైతులు అందరూ



సాంకేతిక పరిజ్ఞానాన్ని అవలంబించాలని అంబాజీపేట ఉద్యాన పరిశోధన ప్రధాన అధిపతి, శాస్త్రవేత్త యన్ బి వి చలపతిరావ, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ వి గోవర్ధన రావు అన్నారు. ఆలమూరు మండలం చెముడులంకలో ఉద్యాన కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా ఉద్యాన విద్యార్థులతో రైతు సదస్సు నిర్వహించి, వివిధ రకాల వ్యవసాయ, ఉద్యాన పంటల నమూనాలను ఉద్యాన విద్యార్థులు రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వెంకటరామన్నగూడెం ఉద్యాన కళాశాల ప్రొఫెసర్ ఎం కల్పన, ఉద్యాన అధికారి కోటేశ్వరరావు మాట్లాడుతూ మారుతున్న వ్యవసాయ పరిస్థితులు అనుగుణంగా కొత్త సాంకేతికను అనుసరించాలని అన్నారు. ముఖ్యంగా డ్రై ఫ్లవర్ టెక్నాలజీ, బిందు సేద్యం,ఆఫ్ సీజన్ లో చామంతి సాగు, తేనెటీగల పెంపకం, ప్రకృతి వ్యవసాయం, హైడ్రోపోనిక్స్, వర్మి కంపోస్టింగ్, పాలి హౌస్ హాలో సాగు, భూసార పరీక్ష వంటి విషయాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో తమ్మన శ్రీనివాసు,దూలం సత్తిబాబు,బడుగువానిలంక చెముడులంక రైతులు పాల్గొన్నారు.



## అనధికారిక కూల్ డ్రింక్స్, సోడా


# పరిశ్రమలపై నిరంతరం నిఘా..

**ప్రభుత్వ అనుమతులు లేకుండా పరిశ్రమలను నిర్వహిస్తే చర్యలు.**
**- రీజనల్ విజిలెన్స్ ఎస్.పి. కె.ఎస్.ఎస్.వి.సుబ్బారెడ్డి**



**- ౹రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**

ప్రభుత్వ అనుమతులు లేకుండా కూల్ డ్రింక్స్, సోడా పరిశ్రమలను నిర్వహిస్తున్నట్లైతే సంబంధిత యాజమాన్యాల పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రీజనల్ విజిలెన్స్ ఎస్.పి. కె.ఎస్.ఎస్. వి.సుబ్బారెడ్డి అన్నారు.సోమవారం రాజమహేంద్రవరం విజిలెన్స్ %ఒ% ఎన్ఫోర్స్మెంట్ పరిధిలోని తూర్పు గోదావరి జిల్లాలోని కోరుకొండ మండలములోని బూరుగుపూడి గ్రామములోని ఎన్.కే ఇండస్ట్రీస్ సోడా మరియు సాఫ్ట్ డ్రింక్ తయారీ యూనిట్‌ను విజిలెన్స్,ఫుడ్ సేఫ్టీ, లీగల్ మెట్రాలజి మరియు రెవెన్యూ అధికారులతో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండస్ట్రి నందు పెట్ బాటిళ్లపై బ్యాచ్ నంబర్ పేర్కొనబడనందున ఫుడ్ ఇన్స్పెక్టర్ ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్ 2006 యొక్క యు/ఎస్ 23 క్రింద ఒక్క కేసును నమోదు చేశారు. ఫుడ్ ఇన్స్పెక్టర్ నాలుగు లెమన్ సోడా బాటిళ్ల (ఒక్కొక్కటి 3 లీటర్లుచొప్పున ) నమూనాలను విశ్లేషణ నిమిత్తం సేకరించియున్నారని తెలిపారు.సదరు ఇండస్ట్రి నందు ధృవీకరించని తూకం యంత్రాన్ని కలిగివున్నందున లీగల్ మెట్రాలజి అధికారులు యు/ఎస్ 8/25 ఆఫ్ ఎల్ ఎం యాక్ట్ 2009 క్రింద ఒక్క కేసు నమోదు చేశారని పేర్కొన్నారు.అనధికారిక కూల్ డ్రింక్స్, సోడా పరిశ్రమల పై నిరంతరం నిఘా కొనసాగుతుందని, ప్రభుత్వ అనుమతులు లేకుండా కూల్ డ్రింక్స్, సోడా పరిశ్రమలను నిర్వహిస్తున్నట్లైతే సంబంధిత యాజమాన్యాల పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. లో విజిలెన్స్ అధికారులు ముత్యాలు నాయుడు,జగన్నాధరెడ్డి, లక్ష్మీనారాయణ,నవీన్,వలి,కిషోర్ మరియు ఫుడ్ సేఫ్టీ,లీగల్ మెట్రాలజి, మరియు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



# విద్యా కానుక స్టాక్ పాయింట్లను పరిశీలించిన డిప్యూటీ లెక్టర్





**అయినవిల్లి, విశ్వం వాయిస్ న్యాస్:**

పాఠశాలల పునఃప్రారంభం రోజున ప్రతి విద్యార్థి చేతిలో విద్యా కానుక ఉంచేందుకు పాఠశాల విద్యాశాఖ రాష్ట్ర ఉన్నతాధికారులు చేస్తున్న కృషికి అనుగుణంగా పనిచేయాలని డిప్యూటీ కలెక్టర్ మరియు సమగ్ర శిక్షా అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎ.మదుసూధనరావు సూచించారు. మండలంలోని సిరిపల్లి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మండల విద్యా కానుక స్టాక్ పాయింట్‌ను ఆయన సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మదుసూధనరావు మాట్లాడుతూ 1%-%7 తరగతులకు రాజమహేంద్రవరంలోని పుస్తక గోదాం నుంచి, 8,9,10 తరగతులకు నేరుగా పబ్లిషర్స్ నుంచి మండల కేంద్రాలకు పాఠ్య పుసక్తకాలు చేరుకుంటున్నాయన్నారు. ఇప్పటికే మండల స్టాక పాయింట్లకు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, బెల్టులు చేరుకుంటున్నాయన్నారు. వచ్చిన స్టాకును ఎప్పటికప్పుడు తరగతుల వారీగా, పాఠశాలల వారీగా గ్రేడింగ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. జూన్ 12న పాఠశాలల పునఃప్రారంభం రోజు విద్యా కానుక కిట్‌ను ప్రతి విద్యార్థికి అందజేసే విధంగా అన్ని చర్యలు చేపడుతున్నారన్నారు. మండల విద్యా శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల స్థాయిలో ఏర్పాటు చేసిన కమిటీల పనితీరును ఎప్పటికప్పుడు మండల విద్యాశాఖాధికారులు సమీక్షించాలన్నారు. అలాగే నాడు%-%నేడు పనులను వేగవంతం చేయాలని మండల విద్యాశాఖాధికారి%-%1 జేవీ కనకదుర్గ, ఎంఈవో%-%2 పెచ్చెట్టి శ్రీనివాసరావులకు సూచించారు. మండల స్టాక్ పాయింట్‌లో నిర్వహిస్తున్న రికార్డులను ఆయన పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట సమగ్ర శిక్షా సీఎంవో బీవీవీ సుబ్రహ్మణ్యం ఉన్నారు.

# విద్యాహక్కుచట్టం ద్వారా పేద విద్యార్థులకు న్యాయం జరగాలి

- ఒకటో తరగతి ప్రవేశాలు సజావుగా జరిపించాలి
- ప్రైవేటు యాజమాన్యం ఇబ్బందులు పెట్టకుండా చర్యలు తీసుకోవాలి
- తల్లిదండ్రుల సంక్షేమ సంఘం ప్రతినిధి కొమ్ము సత్తిబాబు





**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**

విద్యా హక్కు చట్టం ద్వారా పేద విద్యార్థులకు కార్పొరేట్ స్కూళ్ళలో ఒకటో తరగతి ప్రవేశాలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తూర్పుగోదావరి జిల్లా విద్యాశాఖ అధికారికి ఉచిత విద్య విద్యార్థుల తల్లిదండ్రుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొమ్ము సత్తిబాబు విజ్ఞప్తి చేశారు.ఆర్టీఈ 12 (1)(సి) అడ్మిషన్లు పొందుతున్న పేద విద్యార్థుల తల్లిదండ్రులను కార్పరేట్ పాఠశాలల యజమానులు ఇబ్బంది పెట్టకుండా చూడాలని కోరారు. ఆరేళ్ళు నిండిన పిల్లలకు ఒకటో తరగతిలో సీటు ఇచ్చిన విద్యార్థులకు అన్నీ ఉచితంగా కూర్చాల్సిఉందని కాని కొన్ని ప్రైవేటు పాఠశాలల యజమానులు యూనిఫాం,బుక్స్ కోసం నగదు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.అలాగే ధికారికంగా ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.రాష్ట్రంలో 90 వేల ఉచిత సీట్లు ఉన్నాయని దరఖాస్తు చేసేవారు తక్కువగా ఉన్నందున ప్రతి ఒక్కరికీ సీటు వస్తుందని కొమ్ము సత్తిబాబు తెలిపారు.మరికొన్ని స్కూళ్ళ యజమానులు తలిదండ్రులను చులకనగా చూస్తున్నారని డిపడ్డారు.పైగా సీటు వచ్చిన పేద పిల్లలను అందరితో కలిపి కూర్చోపెట్టకుండా వేరుగా కూర్చొపెడుతున్నారని ఆవేదన చెందారు.అలాగే ఇకపై ప్రైవేటు ,ర్పొరేట్ పాఠశాలల్లో ఈ ఉచిత సీట్లను కిండర్ గార్టెన్,ఎల్.కె.జి, యుకేజీలో కూడా సీట్లు కేటాయించాలని కొమ్ము సత్తిబాబు కోరారు.ఈ మేరకు విద్యాశాఖ అధికారికి వినతిపత్రం సమర్పించారు.

# విద్యుత్ సౌకర్యానికి సహకరించండి

**ఎటపాక , ,విశ్వం వాయిస్ న్యూస్:**

చతిస్గడ్, ఒరిస్సా రాష్ట్రాల నుండి వలస వచ్చి, ఎటపాక మండలంలోని అటవీ ప్రాంతాల్లో గత 40 సంవత్సరాలుగా నివాసాలు ఏర్పాటు చేసుకొని, జీవిస్తున్న 18 గ్రామాల వలస ఆదివాసీలకు ఈనాటి వరకు విద్యుత్ సౌకర్యం లేదని, అందువలన వారు అనేక ప్రమాదాలకు గురవుతున్నారని, సిపిఎం పార్టీ పోరాటాల్లో భాగంగా ఐటిడిఏ ద్వారా ఏర్పాటు చేసిన, సోలార్ విద్యుత్తు పనిచేయటం లేదని, ఆ సోలార్ యూనిట్లు మూతపడ్డాయని, కరెంటు సౌకర్యం లేక ఆదివాసి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, ఈ గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించుకోవడం కోసం అటవీ ప్రాంతంలో కరెంటు స్తంభాలు వేయుటకు, అనుమతి ఇవ్వాలని ఎటపాక ఫారెస్ట్ రేంజ్ అధికారి గారికి వలసదివాసి ప్రజల తరఫున సిపిఎం పార్టీ ఎటపాక మండల కార్యదర్శి ఐ.వి. విజ్ఞప్తి చేస్తూ దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు సవలం రాము, పార్టీ సభ్యులు వెంకటేష్, కనితి తిరుపతి, భీమయ్య, జోగయ్య, వలస ఆదివాసి ప్రజలు సాయన్న, భద్రయ్య, నరసింహారావు, రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## డ్రాయింగ్ శిక్షణ చిన్నారుల్లో నూతన ఉత్తేజానిచ్చింది



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:**
వేసవి సెలవులలో బడి విద్యార్థులకు వివిఎస్ఆర్ ఐడియల్ స్టడీ సెంటర్ నిర్వహించన డ్రాయింగ్ శిక్షణ బాల బాలికలకు నూతన ఉత్తేజానిచ్చింది. డ్రాయింగ్ టీచర్ డి శ్రీనివాసరావు పది రోజులు జూనియర్, సీనియర్ విభాగాలుగా శిక్షణ ఇచ్చారు. క్రమం తప్పకుండా ప్రతీ రోజూ 50 మంది విద్యార్థులు క్రమశిక్షణగా హాజరయ్యేవారు. ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జూనియర్, సీనియర్ విభాగాల్లో డ్రాయింగ్ లో పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సలేషన్ లో ఏడుగురిని ఎంపిక చేసి బహుమతులు అందజేశారు. పోటీల్లో పాల్గొన్న అందరికీ ప్రత్యేక ప్రోత్సాహ బహుమతులు అందజేశారు. వి ఎస్ ఆర్ ఐడియల్ స్టడీ సెంటర్ కన్వీనర్ సిహెచ్. కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన అభినందన సభలో డ్రాయింగ్ టీచర్ డి. శ్రీనివాసరావుకు మెమెంటో అందజేశారు. విద్యార్థులనుద్దేశించి వక్తలు ప్రసంగించారు. శిక్షణా శిబిరంకు సహకరించిన గ్రామస్తులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో విశ్రాంత డిప్యూటీ తహసీల్దార్ జొన్నాడ నాగేశ్వరరావు, ఉద్యోగ సంఘాలు నాయకులు వి. రవికుమార్, శశి కుమార్, ఉదయ, మెడికో నిక్కి, ఎస్ ఎఫ్ ఐ నాయకులు రోహిత్, సాహిత్, వాసు, సూర్జిత్, ఉపాధ్యాయులు తేజా, సోని, కుమారి, ఐద్వా నాయకులు నాగదేవి, కిరణ్మయి, ప్రజా సంఘాల నాయకులు పి. రామకృష్ణ, జె ఎస్ కె, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీఐ గజేంద్ర ఆదేశాల మేరకు డొంకరాయి పోలీస్ స్టేషన



**విశ్వం వాయిస్ చింతూరు**
: అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా, రంపచోడవరం ఓఎస్డ్ కేవీ మహేశ్వర రెడ్డి, చింతూరు ఏఎస్పీ రాహుల్ మీనా, చింతూర్ ఎదురుగా ఉన్న చెక్ పోస్ట్ వాహనాలు తనిఖీ చేస్తుండగా కృష్ణ జిల్లా పెడనకి చెందిన కొండా రాకేష్ 25 సం" షేక్ భాజీ అను ఇద్దరు వ్యక్తులు బైక్ పై ఒడిశా లోని పశువుల్లంక ఏరియాలో 20 వేల రూపాయల విలువైన 4 కేజీల గంజాయి కొనుక్కుని డొంకరాయి పోలీస్ చెక్ పోస్ట్ మీదుగా వెళ్తుండగా డొంక రాయి ఎస్సై శివ కుమార్ తన సిబ్బంది, గెజిటెడ్ అధికారి జి. వెంకట నానాజీ మరియు మధ్యవర్తుల సమక్షంలో ఇద్దరు వ్యక్తులను పట్టుకొని అరెస్టు చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు అధికారైన చింతూరు సీఐ గజేంద్ర కుమార్ ఆదేశాల మేరకు ఇద్దరు ముద్దాయిలును రిమాండ్ కి తరలించారు.

## పుస్తకవరనంతోనే జ్ఞాన సముపార్జన




**కరప, విశ్వంవాయిస్ న్యూస్:**
'పుస్తకం అంటే కేవలం కాగితాలు కాదు. అది ఒక జ్ఞాన నిధి. పునకవరనం ద్వారానే జ్ఞానాన్ని సంపాదించగలమని' జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధానకార్యదర్శి వడ్లమూరి శ్రీరామారావు అన్నారు. వేళంగిలోని శాఖాగ్రంధాలయంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపులో సోమవారం ఆయన మాట్లాడుతూ ఒక పుస్తకం ద్వారా రచయిత ఆలోచనలు, భావాలను తెలుసుకోవచ్చన్నారు. రచయితలు ఒక్కొక్కరిది ఒక్కో శైలని, పుస్తకం ఎంత బాగా అర్థమైతే మనకు అంత జ్ఞానం ఉన్నట్లుగా భావించాలన్నారు. అవకాశం ఉన్నప్పుడుల్లా పుస్తకాన్ని చదవటం అనేది నేర్చుకోవాలన్నారు. ప్రస్తుతం అంతర్జాలంలో నమాచారం అంతా లభిస్తున్నా, అది ప్రామాణికం కాదన్నారు. భావితరాలకు ఇళ్లు, భూములు, ఆస్తులు ఇవ్వటానికి దృష్టి సారిస్తున్నారే తప్ప, మంచి జ్ఞానాన్ని ఎలా అందించాలనే విషయాన్ని ఎవరూ పట్టించుకోవటంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సైన్స్ పై అవగాహన కల్పించుకోవాలని తెలిపి, గణితం, పేపర్ ఆర్ట్ తదితర అంశాలపై విద్యార్థులకు వివరించి, అవగాహన కల్పించారు. జనవిజ్ఞాన వేదిక జిల్లాకార్యదర్శి శ్రీరామారావు సైన్స్ ప్రయోగాలు చేసి, చూపించి, విద్యార్థులకు మెళుకువలను వివరించారు. లైబ్రేరియన్ పాట్నీ వెంకటరంగయ్య, వేళంగి గ్రాడ్యుయేట్ యూత్ సభ్యుడు ఎర్రా విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## రాయపురెడ్డి మూర్తి కి ఆర్థిక సాయం చేసిన బి. జె. పి.నాయకులు యాళ్ళ దొరబాబు



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జిల్లా ఐ పోలవరం మండల అధ్యక్షుడు రాయపురెడ్డి బైరమూర్తికి యాక్సిడెంట్ అయిన కారణంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు యాళ్ల దొరబాబు ఆధ్వర్యంలో ముమ్మిడివరం అసెంబ్లీ కన్వీనర్ గొలకుటి వెంకటరెడ్డి బిజెపి జిల్లా ట్రెజరర్ గ్రంధి నానాజీ ద్వారా కాకినాడలో రాయపు రెడ్డి భైరవమూర్తి ఉన్న హాస్పిటల్ దగ్గరికి వెళ్లి బిజెపి జిల్లా అధ్యక్షుడు యాళ్ల దొరబాబు సూచనలు మేరకు ఈరోజు 62000/- ఆర్థిక సాయం అందించారు.కార్యకర్తకు ఆపదలో ఉన్నప్పుడు ఆదుకున్నందుకు బిజెపి జిల్లా అధ్యక్షులు యళ్ల దొరబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు..

## ఏజెంట్లు తప్ప ఇతరులు ఎవరూ కౌంటింగ్ ప్రదేశానికి వెళ్లకూడదు




**కొత్తపేట ఆలమూరు మే 27.విశ్వం వాయిస్ న్యూస్.** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ శ్రీధర్ యొక్క ఆదేశాల మేరకు, కొత్తపేట డిఎస్పి కె.వి.రమణ మరియు కొత్తపేట ఆర్ డి ఓ జి వి వి సత్యనారాయణ సూచనలతో రావులపాలెం సీఐ ఎం రామ్ కుమార్ ఆధ్వర్యంలో కొత్తపేట నియోజకవర్గంలోని నాయకుల తో మీటింగ్ నిర్వహించి ఎన్నికల రిజల్ట్ రోజున ఎటువంటి గొడవలకి పాల్పడరాదని అలాగే ఏజెంట్లు తప్ప ఇతరులు ఎవరూ కౌంటింగ్ ప్రదేశానికి వెళ్లకూడదని అలాగే వ్యక్తిగత గొడవలకు దిగరాదు,మందు కాల్పులు జరపరాదు, విజయోత్సవ ర్యాలీలుకు అనుమతి లేదని, బైక్ సైలెన్సర్లు తీసి అల్లరి చేయడం చేయకూడదని, మరియు ఎటువంటి కవింపు చర్యలకు ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని సోషల్ మీడియాలో గాని పాల్పడరాదని తెలియజేయడం జరిగినది,మరియు ఎలక్షన్ రోజున పోలింగ్ బూత్ల వద్ద సర్వీస్ చేసినఎన్ఎస్ఎస్,ఎన్సిసి, వాలంటీర్లకు గౌరవ వేతనం తో పాటు సర్టిఫికెట్ కొత్తపేట డిఎస్పి చేతుల మీదుగా ఇవ్వడం జరిగినది మరియు యన్ సి సి,యన్ యస్ యస్,వాలంటీర్లను అభినందించడం జరిగినదిఈ కార్యక్రమంలో ఆలమూరు, కొత్తపేట,ఆత్రేయపురం, రావులపాలెం ,ఎస్సైలు పాల్గొన్నారు




## ఓట్ల లెక్కింపు మార్గదర్శకాలను విధిగా పాటించాలి

### నియోజకవర్గంలో 45 సున్నితమైన కేంద్రాలు
### శంఖవరం మండలంలో 12 అతిసున్నిమైనవి
### గ్రామ గ్రామాన అవగాహన సదస్సులు



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ బీ**
ఓట్ల లెక్కింపు ముందు, లెక్కింపు సమయంలోనూ, ఫలితాల వెల్లడి తర్వాత కూడా ఎన్నికల సంఘం విధించిన మాదిరి పౌర ప్రవర్తనా నియమావళిని ఇటు రాజకీయ పక్షాలు, అటు ప్రజలు కూడా విధిగా పాటించాలని శంఖవరం మండలం తాహసిల్దార్, అన్నవరం పోలీస్ ఎస్సై ప్రకటించారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో మొత్తం 45 సున్నితమైన అలాగే శంఖవరం మండలంలో మరో 12 అదనపు అదనపు అతి సున్నితమైన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల ప్రాంతాలు ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రాజకీయ వర్గాల మధ్య ఘర్షణలు జరిగే, తద్వారా శాంతి భద్రతల సమస్యలకు దారితీసే అవకాశం ఉందని, వీటిని నివారించడానికి అవసరమైన ముందస్తు చర్యలను తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాలు ఆదేశించిన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగానూ, అందులో భాగంగానే ప్రత్తిపాడు నియోజకవర్గంలో విస్తృత అవగాహన సదస్సులను నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ వరుస క్రమంలో శంఖవరం మండలంలో తాహసిల్దార్ వి.రాజకుమారి, ఎస్సై నేతృత్వంలో పోలింగ్ బూత్ స్థాయి ఎన్నికల అధికారుల సమన్వయంతో రాజకీయ పక్షాలకు అవగాహనా సదస్సులు నిర్వహణకు శ్రీకారం చుట్టారు. తొలి రోజు సోమవారం మధ్యాహ్నం కత్తిపూడి, శంఖవరం, మండపం గ్రామాల్లోని సచివాలయాల్లో అవగాహనా సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్, ఎస్సై ద్వయం సభల్లో ప్రసంగించారు. బాణాసంచా తయారీ, విక్రయాలు తక్షణమే నిలిపివేయాలని, అలాగే వాటిని ప్రజలు ఎవరూ వినియోగించరాదనే తాత్కాలిక నిషేధం అమలులో ఉందని వివరించారు. తయారీ కేంద్రాలను వీఆర్వోలు ధృవీకరిస్తారని, ఓట్ల లెక్కింపు 04.06.2024 పూర్తయ్యే వరకు ఆయా కేంద్రాలను మూసివేయాలని ఆదేశించారు. ఓట్ల లెక్కింపు (అయ్యేంత వరకూ) రోజున జిల్లా అంతటా 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, అందువల్ల జిల్లాలో ఎలాంటి సమావేశాలు, ఊరేగింపులు అనుమతించమని వివరించారు. ఈ విషయమై రాజకీయ పార్టీల సభ్యులు, ప్రజలకు విస్తృత ప్రచారం కల్పించాలని ఆయా రాజకీయ పార్టీలకు సూచించారు. తహశీల్దార్లు సబ్ ఇన్‌స్పెక్టర్లు, పోలీస్‌లు సంయుక్తంగా సున్నితమైన, అధిక సున్నిత గ్రామాలు, కీలకమైన పోలింగ్ స్టేషన్‌ల ప్రాంతాలను తనిఖీ చేస్తామని, ఓట్ల లెక్కింపు రోజున శాంతి భద్రతల పరిస్థితులను పరిరక్షించడానికి ప్రజలను చైతన్యం చేయాలని అభ్యర్థించారు. తహశీల్దార్లు, ఎంపిడిఓలు అందరూ ఆయా మండల కేంద్రాల్లో, పంచాయితీ కార్యదర్శులు, వీఆర్వోలు వారి గ్రామాలు, ప్రాంతాల్లో ప్రత్యక్షంగా అందుబాటులో ఉంటూ పోలీసు అధికార్లతో కలిసి కొన్ని గ్రామాలు, ప్రాంతాలను సందర్శించి అక్కడి ఇబ్బందులను నివారించడానికి, ఓట్ల లెక్కింపు రోజు లేదా లెక్కింపు తర్వాత ఎదురయ్యే ఊహించని విపత్కర పరిస్థితులను నివారించడానికి కృషి చేస్తున్న సందర్భంలో వారికి రాజకీయ పార్టీల సభ్యులు సహకరించాలని అధికారుల ద్వయం కోరారు.



## కౌంటింగ్ రోజు ప్రజలు క్రమశిక్షణతో పోలీస్ వారికి సహకరించాలి

**సౌత్ జోన్ డిఎస్పి అంబికా ప్రసాద్.**



**కడియం: విశ్వం వాయిస్ న్యూస్.**
సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ సక్రమంగా నిర్వహించడమే పోలీసుల ముందున్న ముఖ్య లక్ష్యమని, కౌంటింగ్ రోజు ప్రజలు క్రమశిక్షణతో పోలీస్ వారికి సహకరించాలని రాజమండ్రి సౌత్ జోన్ డిఎస్పి ఎం అంబికా ప్రసాద్ అన్నారు. రాజమండ్రి రూరల్ మండల కేంద్రమైన కడియంలో జిల్లా ఎస్పీ పి జగదీష్, కలెక్టర్ మాధవిలత ఆదేశాల మేరకు డిఎస్పి అంబికా ప్రసాద్ పర్యవేక్షణలో కడియం సిఐ బి తులసీధర్, ఎస్సై టి కృష్ణ సాయి ఆధ్వర్యంలో కడియం ఉన్నత పాఠశాల రోడ్డు నందు మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి అంబికా ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలలో ఉన్న భయాన్ని తొలగించేందుకు నిరంతరం ప్రజలతో ఉంటు మాక్ డ్రిల్ అపరేషన్ నిర్వహిస్తున్నామని, ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల ఓట్లు లెక్కింపు జరగాలని, శాంతి భద్రతలకు ఎవరు ఆటంకం కలిగించిన అలాంటి వారిని ఉపేక్షించేది లేదని అన్నారు. లెక్కింపు రోజున ఎలాంటి పరిస్థితులు, సవాళ్లు ఎదురైనా వాటిని అధిగమించడానికి పోలీసులు సిద్దంగా ఉన్నామన్నారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. ఎన్నికల నిబంధనలు ఎవరు ఉల్లంఘించినా అలాంటి వారిపై చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. రౌడీషీటర్లు అనుమానితులను బైండోవర్ హౌస్ అరెస్ట్ చేస్తామని, అలాగే ఓట్లు లెక్కింపు ముగిసిన అనంతరం ఎటువంటి అల్లర్లకు తావులేకుండా తమ కార్యకర్తలను అదుపులో ఉంచుకునే బాధ్యత నాయకులదేనిని తెలిపారు. అలాగే పలు ప్రాంతాల్లో పోలీస్ క్రికెట్ లు ఏర్పాటు చేసామన్నారు. డిఎస్పి ఆధ్వర్యంలో పోలీసులు మాక్ డ్రిల్ ఆపరేషన్ ను విజయవంతంగా నిర్వహించారు.

## అత్తింటి వేధింపులపై బాధితురాలు ఫిర్యాదు

**కరప, విశ్వంవాయిస్ న్యూస్:**
వివాహమై మూడున్నర సంవత్సరాలైనా అదనపు కట్నం తేవాలని వేధిస్తున్నారంటూ అత్తింటి వేధింపులపై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుమేరకు కరప పోలీసులు కేసునమోదుచేశారు. పోలీసుల కథనం మేరకు..... కరపమండలం వలసపాకల గ్రామానికిచెందిన వెంటి నీలవేణికి అదేగ్రామంలోని ప్రైవేటు బస్సు డ్రైవర్ పనిచేస్తున్న వెంటినూకరాజుతో 2020 సంవత్సరం నవంబరునెల 25వ తేదీన పెద్దల సమక్షంలో వివాహమైంది. వివాహ సమయంలో నీలవేణి తల్లిదండ్రులు రూ 5 లక్షలు నగదు, బంగారు ఉంగరం, వెండి కుంకుమ భరిణి కట్నంగా ఇచ్చారు. వీరికి 2021లో అమ్మాయి పుట్టింది. అప్పటినుంచి భర్త, అత్తయ్య, ఆడబడచు ఇతర కుటుంబసభ్యులు అదనపు కట్నంకోసం వేధింపులకు గురిచేయడమే కాకుండా భౌతికంగా, మానసికంగా హింసించడం చేస్తున్నారు. ఈనెల 15వ తేదీన నీలవేణి, తన కుమార్తెతో కల్సి అత్తింటికి వెళ్లింది. ఆసమయంలో ఆడపడచు మారికుర్తి దుర్గ, ఆమెభర్త మారికుర్తి దుర్గారావు ఇంటిలోకి రానీయకుండ దుర్భాషలాడుతూ అడ్డుకున్నారు. అదనపు కట్నం తేకుండా ఎందుకువచ్చావంటూ భర్త నూకరాజు నీలవేణి కడుపులో తన్నాడు. దీంతో బాధితురాలు సోమవారం కరప పోలీసు స్టేషన్ కెళ్లి భర్త వెంటి నూకరాజు, మావయ్య వెంటి తాతారావు, అత్తయ్య వెంటి అనసూయ, ఆడపడుచు యారికుర్తి దుర్గ, ఆడపడచు భర్త యారకుర్తి దుర్గారావులపై వరకట్నం వేధింపులపై ఫిర్యాదు చేసింది. ఈమేరకు కరప ఎస్ఐ టి. రామకృష్ణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా 25 సంవత్సరాల తర్వాతపూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### 1998 -99 బ్యాచ్10వ తరగతి విద్యార్థుల గెట్ టుగెదర్



**కరప (నడకుదురు ):విశ్వం వాయిస్ న్యూస్**
ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలిసాము చదువులమ్మ చెట్టు నీడలో..అంటూ కరప మండలం నడకుదురు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ లో 1999 సంవత్సరం పూర్వ విద్యార్థులు అందరూ కలవాలని ఒక ఆలోచన తో దూరంగా ఉన్న స్నేహితులతో అభిప్రాయాన్ని పంచుకుని వారి యొక్క అభిప్రాయాలు తీసుకుని గెట్ టుగెదర్ పార్టీ పెట్టుకోవాలని మీ అభిప్రాయాలు తెలియజేయాలని తోటి స్నేహితులతో సబ్బవరపు శ్రీను టెన్త్ క్లాస్ మిత్రుల గ్రూపులో అప్లోడ్ చేయగా, దానికి ప్రతి ఒక్క విద్యార్థి వాళ్ళ యొక్క అభిప్రాయాలు తెలియపరచుగా మే 26 2024 ఆదివారం అని ఒక తేదీని నిర్ణయించుకుని ప్రోగ్రామ్ను ఫిక్స్ చేశారు ఆ విధంగా ప్రతి ఒక్కరూ సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసి సుమారు 48 మంది పూర్వ విద్యార్థులందరూ కూడా నడకుదురు గ్రామంలో ఉన్న వెలమ కమ్యూనిటీ ఫంక్షన్ హాల్ లోఅందరు కలిసి 25 సంవత్సరాల కిందట, చదువుకున్న ప్రతి విద్యార్థి ఎంతో ఆనందంతో ఉప్పొంగిపోయి చిన్ననాటి తీపి జ్ఞాపకాలను మధుర స్మృతులను తలుచుకుంటూ ఒకరినొకరు ఇంటి పేరుతో పిలుచుకుంటూ.. ఒరేయ్ చోడిశెట్టి, (సత్తిబాబు ) ఒరేయ్ హనుమంతు ఒరేయ్ పైడిరావు,ఒరేయ్ొండు,(గోవిందరాజులు )ఒరేయ్



కింతాడి (వీరబాబు ) ఒరేయ్ యన్నల,ఒరేయ్ పైల,(సురేష్ ) ఒరేయ్ కొల్లి,( రమణ ) కరక, సబ్బవరపు, ఆట్లా, ఇనకోటి, బండారు, చింతకాయల జువ్వల అని అబ్బాయిలు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకోగా.. అమ్మాయిలు కూడా ఏమే కనకదుర్గ, సీతారత్నం, రెబల్ రాజేశ్వరి, ఉమా కామేశ్వరి, జోగాంబ, అమల,శ్రీదేవి, జగ్గరపు శ్రీదేవి, విజయలక్ష్మి, రామలక్ష్మి, తదితర బాల్య స్నేహితులందరూ ఒకరినొక ఆప్యాయంగా పలకరించుకుని తమ యొక్క యోగక్షేమాలు తెలుసుకున్నారు.. తర్వాత కార్యచరణకై అందరూ ఏకతాటిపై అభిప్రాయానికి వచ్చి తమకు చదువులు చెప్పిన గురువులను సత్కరించుకోవాలని నిర్ణయించుకుని తమ గురువులైన ఆరుగురు ఉపాధ్యాయులకు పాదపూజ చేసి ప్రతి ఒక్క విద్యార్థి దుస్సాలువతో ఘనంగా సత్కరించి, గురువుల యొక్క ఆశీస్సులు ప్రతి ఒక్క విద్యార్థి పొంది, ఆ విధంగా గురువులు,విద్యార్థుల యొక్క యోగక్షేమాలు అడిగి తెలుసుకుని వారి యొక్క ఆశీస్సులు అభినందనలువిద్యార్థులకు తెలియజేశారు అనంతరం తమ 10తరగతి బ్యాచ్ నుండి భౌతికంగా దూరమైన తోటి విద్యార్థులు కీర్తిశేషులు విజయ్ కుమార్, కీర్తిశేషులు శ్రీనుబాబు లకు పుష్పాంజలి ఘటిస్తూ వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాల మౌనం పాటించి అనంతరం విద్యార్థుల పరిచయ కార్యక్రమాలు వారి వారి వృత్తులు ఉపాధ్యాయులకు తెలియజేసి, ఉపాధ్యాయులు యొక్క ఉపన్యాసాలు విని తదుపరి మధ్యాహ్న భోజన సమయంలో, గురువులకు ప్రతి ఒక్క విద్యార్థి స్వయంగా వడ్డన చేసి అనంతరం ప్రతి ఒక్క విద్యార్థి భోజన కార్యక్రమాలు ముగించుకుని ఉపాధ్యాయులతో స్టేజ్ పై గ్రూప్ ఫోటో తీయించుకుని తమ యొక్క జ్ఞాపకాలను ఫోటోలో బంధించిన జ్ఞాపికలను అందించి గురువులనుతిరుగు ప్రయాణం కి సాగనంపి,అనంతరం సాయంత్రం నాలుగుగంటలకు పదవ తరగతి ట్యూషన్ మాస్టర్ అయిన శ్రీనివాస్ సార్ ని ఆహ్వానించి విద్యార్థులకు ఆయన చేసిన సేవలు కొనియాడి తరువాత విద్యార్థుల మధ్యలో భారీ కేక్ను కట్ చేయించి. అయన విద్యార్థుల పట్ల చేసిన సేవలు మరొకసారి జ్ఞాపకం చేసుకుని అనంతరం ఆయన్ను సత్కరించగా, సమయం సాయంత్రం 5గంటలు కావస్తుండగా ఈ లోగా విద్యార్థులందరూ కాసేపు మ్యూజిక్ మరియు సినీ పాటలతో సరదా గేమ్స్ తో సేదతీరి ఈలోపు అయ్యో టైం అయిపోతుందే ఒకరోజు అప్పుడే గడిచిపోయిందా అని తమలో తామే బాధపడుతూ. వారి యొక్క అనుబంధాన్ని చిన్ననాటి స్మృతులను గుర్తించుకుంటూ జీవితంలో ఎవరికైనా కష్టనష్టాలు, ఆపదలు బాధలుకలిగినప్పుడు ఒకరు ఒకరు తోడై మన చిన్ననాటి స్నేహితులకి ఆర్థికంగా సహాయం చేసుకోవాలని విద్యార్థులు అందరూ నిర్ణయించుకుని మరలా ఈ గెట్ టుగెదర్ ని ఎన్ని సంవత్సరాలకు జరుపుకుంటామో అంటూ బాధతో.. సుదూర ప్రాంతాల నుంచి వచ్చినా ప్రతి విద్యార్థి మనసులో వెళ్లలేమంటూ.. ఉండాలె అంటూ..



# ఓట్ల లెక్కింపు ప్రక్రియ అత్యంత కీలక బాధ్యతగా చూడాలి

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**




సార్వత్రిక ఎన్నికలు ఓట్ల లెక్కింపు ప్రక్రియలో భాగంగా చేపట్టే ఓట్ల లెక్కింపు అత్యంత కీలకమని, ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండి ఈ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం వెంకటేశ్వర్లు ఆదేశించారు. ఓట్లను, లెక్కించే సూపర్వైజర్లు సహాయకులకు నోడల్ అధికారులకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ పై స్థానిక ఎస్ కే బి ఆర్ కళాశాల నందు తొలివిడత అవగాహన, శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం నిర్వహిం చారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో వివిధ దశలు, పాటించా ల్సిన నిబంధనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓట్ల లెక్కింపు ప్రక్రియ మొత్తం ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగు ణంగా పూర్తి చేయాలని, సొంత నిర్ణయాలు తీసుకోకూడదని స్పష్టం చేశారు. చిన్న పొరపాటుకు కూడా తావివ్వద్దని, ప్రతీ ఒక్కరూ ఎంతో అప్రమత్తంగా ఉండి తమకు కేటా యించిన విధులను పూర్తి చేయా లని ఆదేశించారు. కోనసీమ జిల్లా ఎన్నికల శిక్షణ కార్యక్రమాల నోడల్ అధికారి వి శివ శంకర్ ప్రసాద్ మాట్లాడు తూ ఓట్ల లెక్కింపు ప్రక్రియపై అందరూ పూర్తి అవగాహనను స్పష్టతను పెంపొం దించుకోవాలన్నారు. జూన్ 4 వ తేదీ 7 గంటలకు స్ట్రాంగ్ రూములను పోటీలో ఉన్న అభ్యర్థులు పోలింగ్ ఏజెంట్లు సమక్షంలో ఓపెన్ చేయడం జరుగుతుం దని తదుపరి ఓట్ల లెక్కింపు ప్రారంభమ వుతుందని, అందువల్ల సిబ్బంది అంతా ఉదయం ఐదున్నరగంటలకే తమకు కేటాయించిన లెక్కింపు కేంద్రాలకు చేరుకొని, ప్రక్రియ నిర్వహణకు సర్వ సన్నద్ధం చేసుకోవాలని సూచించా రు.లెక్కింపు కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ఒకవైపు ఇవిఎంలలో ఓట్ల లెక్కింపు, మరోవైపు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు సమాంతరంగా జరుగుతుంద న్నారు. పోస్టల్ బ్యాలెట్లు అధిక సంఖ్యలో పోలైనం దున, వాటి లెక్కింపు కొరకు రెండు టేబుళ్ళు ఏర్పాటు చేశామని లెక్కింపు పూర్తి కావడానికి ఎక్కువ సమ యం పడుతుందని, అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని సూచిం చారు.ఓట్ల లెక్కింపు కాట్రేనికోన మండ లం చెయ్యేరు శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాల లోనిర్వహిస్తామని తెలిపారు. ఇవిఎం ఓట్లలెక్కింపు కోసం అవసరమైన హాళ్ళు సిద్ధం చేశారు ప్రతీ గదిలో సిసి టివి అమార్చి ఇవిఎంలు తీసుకువచ్చిన దగ్గరనుంచి ఓట్ల లెక్కింపుపూర్తి అయ్యేవరకు వీడియో రికార్డింగ్ కూడా నిర్వహిస్తామని తెలిపారు. ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా తమ గుర్తింపు కార్డును ధరించాలని, అవిలేకపోతే లోపలికి అనుమతించేది లేదని స్పష్టం చేశారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఓట్ల లెక్కింపు ప్రక్రియలను సమగ్రంగా అవగాహన పెంపొందించారు. కౌంటింగ్ హాలులో రిటర్నింగ్ అధికారులదే సర్వాధికా రమన్నారు. జూన్ 4న జరగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ముందుగా పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు చేపడతామని లెక్కింపు సిబ్బంది ఉదయం, 6 గంటలకే కౌంటింగ్ కేంద్రాలకు చేరుకుని అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు కౌంటింగ్ ప్రక్రియలోని వివిధ చట్టపరమైన అంశా లు, సిబ్బంది విధులు, నియమాలు మరియు నిబంధనలు, కౌంటింగ్ హాళ్లు, పోస్టల్ బ్యాలెట్‌లు, ఈవీఎం ఓటింగ్ పద్ధతి, టేబుల్ అమరిక చెల్లని ఓట్లు, చెల్లుబాటు అయ్యే ఓట్ల గుర్తింపు, విభజన, ఫలితాల నింపడం, బోర్డుపై ప్రదర్శించడం, అవసరమైన పత్రాలను పూర్తి చేయడం , ఈవీఎంల రీ సీలింగ్, స్ట్రాంగ్ రూమ్‌కు రవాణా తదితరాలు వివరించారు ఎన్నికల ప్రక్రియలో ఓట్ల లెక్కింపు చివరి దశని, ఈ ప్రక్రియలో కౌంటింగ్ సిబ్బంది పాత్ర కీలకమన్నా రు.ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యక్తిగత నిర్ణయాలు తీసుకోకూడద ని.తొలుత ర్యాండమైజేషన్ ద్వారా అసెంబ్లీ నియోజకవర్గాలను కౌంటింగ్ సిబ్బందికి, రెండో ర్యాండ మైజేషన్ ద్వారా టేబు ల్‌లను కేటాయిస్తారని మాస్టర్ ట్రైనీ సాయిరాం తెలిపారు. కౌంటింగ్ సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్, ఈవీఎం ఓట్ల లెక్కింపు రెండింటి పై పూర్తి అవగాహన ఉండాలని తెలిపారు. అధికారులు ఓట్ల లెక్కింపులో ప్రతీ అంశాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ఏర్పాట్లు చేస్తున్నారని. చిన్న చిన్న అంశాలను సైతం చాలా జాగ్రత్తగా పరిశీలిస్తారన్నారు. ఎన్నికల సంఘం నిబంధన మేరకు ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు మొదలవుతుందని. కానీ దీని కోసం ముందు నుంచే కసరత్తు జరుగుతో%శీ%దన్నారు. ఓట్ల లెక్కింపునకు మూడు గంటల ముందే అధికారులు తమ పనుల్లో నిమగ్నమ వుతారని సిబ్బంది తమకు కేటాయించిన లెక్కింపు కేంద్రాలలో లెక్కింపు టేబుల్స్ చూపి స్తారన్నారు. సంబంధిత నియోజ కవర్గ రిటర్నింగ్ అధికారి సిబ్బందితో లెక్కిం పులో గోప్యత పాటించేలా అన్ని చర్యలు చేపడ తారన్నారు. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు మొదల వుతుందని మొదట ఉదయం 8 గంటల నుంచి 8.30వరకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కిస్తారని అప్పటికీ లెక్కింపు కాకపోతే అయ్యేవరకూ లెక్కింపు కొనసాగిస్తార న్నారన్నారు. ఒకవేళ పోస్టల్ ఓట్లు ఎక్కువ ఉండి సమయం పడితే ఆ లెక్కింపు కొనసాగిస్తూనే సమాంతరంగా ఈవీఎంల ఓట్ల లెక్కింపు కూడా ప్రారం భిస్తారన్నారు.ఒక నియోజకవర్గంలో ఎన్నికల నిర్వహణ మొత్తం రిటర్నింగ్ అధికారి బాధ్యత వహిస్తా రన్నారు.. ఓట్ల లెక్కింపులో తుది నిర్ణయం ఫలితాలు ప్రకటించే బాధ్యత రిటర్నింగ్ అధికారిదే నన్నారు మాస్టర్ ట్రైనీ అంబాజీపేట మండల విద్యాశాఖ అధికారి మోకా ప్రకాష్ సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

# అసమానతల తొలగింపునకు సంపన్నులపై పన్ను



సంపన్నులపై అతి తక్కువ స్థాయిలో పన్ను వేస్తే భారత్‌లోని ఆర్థిక అసమానతలను తగ్గించవచ్చునని థామస్ పికెట్టి తదితర ఆర్థిక వేత్తల నేతృత్వంలోని వరల్డ్ ఇన్‌ఈక్వాలిటీ ల్యాబ్ పేర్కొంది. రూ.10 కోట్ల కంటే ఎక్కువ నికర సంపద కలిగిన వ్యక్తులపై వార్షిక పన్ను (ప్రోగ్రెసివ్ వెల్త్ టాక్స్, కాంప్రహెన్సివ్ టాక్స్) 2శాతం విధించాలని, రూ.10 కోట్ల కంటే ఎక్కువ విలువ కలిగిన ఎస్టేట్‌లపై 33 శాతం వారసత్వ పన్ను (ఇన్‌హరిటెన్స్ టాక్స్) వేయాలని సూచించింది. ఈ పన్నులు పెంచితే స్థూల జాతీయోత్పత్తి (జిడిపి)లో 2.7 శాతం రాబడి పెరుగుతుందని వివరించింది. ప్రధాని మోడీ పదేళ్ల పాలనాకాలంలో దేశంలో పేదలు, సంపన్నుల మధ్య భారీగా పెరిగిన అంతరాలను వివరిస్తూ%ౌ% ల్యాబ్ ఈ సూచన చేసింది. ”ఇన్‌కం అండ్ వెల్త్ ఇన్‌ఈక్వాలిటీ ఇన్ ఇండియా 1922-2023” పేరుతో ల్యాబ్ విడుదల చేసిన నివేదికలోని వివరాలు%ౌ%దేశంలోని ఒక్క శాతం సంపన్నులపై అదనంగా వేసే పన్నుల ద్వారా వచ్చే ఆదాయాన్ని నేరుగా పేదల బ్యాంకు ఖాతాలకు బదిలీ చేయవచ్చునని, సామాజిక వ్యయాన్ని పెంచడానికి ఉపయోగించవచ్చని రచయితలు, ఆర్థికవేత్తలు నితిన్ కుమార్ భర్తి, లూకస్ చాన్సెల్, థామస్ పికెట్టి, అన్మోల్ సోమంచి సూచించారు. అత్యంత సంపన్నుల కోసం సమగ్రమైన, ప్రగతిశీల సంపద పన్ను ప్యాకేజీని ప్రవేశపెట్టడం ద్వారా భారత్‌లో పెరుగుతున్న ఆదాయం, సంపద అసమానతలను పరిష్కరించవచ్చున్నారు.రూ.100 కోట్ల ఆదాయంపై 4% పన్నుఆర్థిక సంవత్సరం 2022-23లో భారత జనాభాలో అత్యంత సంపన్నులైన ఒక్క శాతం మంది దేశ ఆదాయంలో 22.6 శాతం, సంపదలో 40.1 శాతం చొప్పున వాటాను కలిగి ఉన్నారు. మనదేశంలో అసమానతలు అమెరికా, దక్షిణాఫ్రికా, బ్రెజిల్ కంటే అధికంగా ఉన్నాయని నివేదిక వివరించింది. 2014-15 నుంచి 2022-23 మధ్య మన దేశంలో భారీగా అసమానతలు పెరిగాయి. ఈ నేపథ్యంలోనే వరల్డ్ ఇన్‌ఈక్వాలిటీ ల్యాబ్ నివేదికలో నిపుణులు 'కోటీశ్వరుల పన్ను'ను ప్రతిపాదించారు. 2022-23లో రూ.10 కోట్లు దాటిన వారు మాత్రమే చెల్లించేలా చూడాలన్నారు. ఈస్థాయి వారు దేశంలో కేవలం 0.04 శాతం పెద్దలు మాత్రమే ఉన్నారని అంచనా వేశారు. పన్ను ప్యాకేజీలో బేస్‌లైన్, మోడరేట్, అంబీషస్ పేర్లతో మూడు రకాల పన్నులను ప్రతిపాదించారు. బేస్‌లైన్ వేరియంట్‌లో రూ.10 కోట్ల కంటే ఎక్కువ నికర విలువ కలిగిన వ్యక్తులపై వార్షిక పన్ను 2శాతం విధించాలి. రూ.10 కోట్ల కంటే ఎక్కువ విలువ కలిగిన ఎస్టేట్‌లపై 33 శాతం వారసత్వ పన్ను (ఇన్‌హరిటెన్స్ టాక్స్) వేయాలి. ఇది ఒక్కటే జిడిపిలో 2.7 శాతం రాబడిని పెంచుతుంది.మోడరేట్ వేరియంట్ కింద రూ.10 కోట్ల నుండి రూ.100 కోట్ల మధ్య నికర విలువ కలిగిన వ్యక్తులపై పన్నును 4 శాతానికి పెంచాలి. ఈ విలువ కలిగిన ఎస్టేట్‌లపై 33 శాతం వారసత్వ పన్ను వేయాలి. రూ.100 కోట్ల కంటే ఎక్కువ విలువ కలిగిన ఎస్టేట్‌లకు, వారసత్వ పన్నును 45 శాతానికి పెంచాలని ప్రతిపాదించింది. ఈ పన్ను విధానం భారత జిడిపిలో 4.6 శాతానికి సమానమైన ఆదాయాన్ని ఆర్జించగలదు. అంబీషస్ పన్ను విధానంలో వ్యక్తులపై పన్ను రేట్లను 3 శాతం నుండి 5 శాతం మధ్య, ఎస్టేట్‌లపై వారసత్వాలకు 45 శాతం నుండి 55 శాతం మధ్య పన్ను పెంచాలని ప్రతిపాదించింది. దీంతో స్థూల జిడిపిలో పన్ను రాబడులు 6.1 శాతానికి పెరగవచ్చని అంచనా వేసింది.విద్య, వైద్యం కోసం ఖర్చు..గత 15 ఏళ్లుగా విద్యపై వ్యయం 2.9 శాతంగానే ఉంది. తాము సూచించిన పన్నులు వేస్తూ.. విద్యారంగానికి నిధులను రెట్టింపు చేస్తూ%ౌ% నూతన విద్యావిధానంలో పేర్కొన్నట్టు ఆరు శాతం నిధులను కేటాయించవచ్చునని ఆ నివేదిక వివరించింది. ”సంపన్నులపై వేసే పన్నులతో వచ్చే ఆదాయాన్ని పేదలకు ప్రత్యక్ష నగదు బదిలీలు, విద్య, వైద్యం, ఇతర సామాజిక రంగాలలో ఖర్చు చేయాలి. తద్వారా పునః పంపిణీ విధానాలలో పెట్టుబడి పెట్టవచ్చు. తమ ప్రతిపాదిత సంపద పన్ను ప్యాకేజీలు సామాజిక రంగ వ్యయాన్ని విస్తరించడానికి, వ్యాపార అవకాశాలను సృష్టించడానికి దోహదం చేస్తాయి. బేస్‌లైన్ వేరియంట్ సంపద, వారసత్వ పన్నుల ద్వారానే ప్రస్తుత ప్రభుత్వ విద్యా వ్యయాన్ని దాదాపు రెట్టింపు చేయడానికి వీలుంది. అదే విధంగా మోడరేట్ వేరియంట్ టాక్స్ ద్వారా ఉమ్మడి ఆరోగ్యం, విద్యా బడ్జెట్‌ను దాదాపు రెట్టింపు చేయవచ్చు.” అని రిపోర్ట్ పేర్కొంది. అంబీషస్ వేరియంట్ పన్నుల ద్వారా ఆరోగ్యం, విద్య, ప్రభుత్వ సంయుక్త బడ్జెట్‌ను రెట్టింపు చేయడానికి వీలుంది. పైగా అదనంగా మిగులు కూడా ఉంటుంది. ఈ పన్నుల విధానం దేశంలోని కేవలం 0.04 శాతం మంది పైనే ప్రభావం చూపుతుంది.అగ్ర కులాలదే ఆధిపత్యంభారత్‌లోని ఆర్థిక అసమానతలు కులాలతోనూ ఎలా సంబంధం కలిగి ఉందో ఈ రిపోర్ట్ విశ్లేషించింది. ”దేశంలోని అగ్ర కులాలు జాతీయ సంపదలో గణనీయమైన అసమాన వాటాను కలిగి ఉన్నాయి. భారతీయ బిలియనీర్లు ఎక్కువగా ఉన్నత కులాల క్లబ్‌గా ఉన్నారు. ఒక ప్రగతిశీల సంపద పన్ను ప్యాకేజీ విధానం తక్కువ సంఖ్యలో ఉన్న అతి సంపన్న, ఉన్నత కుల కుటుంబాలపై మాత్రమే కొంత ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది.ప్రతిపాదిత పన్ను విధానంతో అట్టడుగు కులాలు, మధ్యతరగతి వర్గాలకు ప్రయోజనం చేకూరనుంది. దీని ద్వారా విపరీతమైన సంపద అసమానతలను పరిష్కరించడమే కాకుండా.. భారత్‌లోని సామాజిక, ఆర్థిక అసమానతల మధ్య దృఢమైన సంబంధాన్ని బలహీనపరచడంలో ఇటువంటి పన్నులు కీలక పాత్ర పోషించనున్నాయి.” అని వరల్డ్ ఇన్‌ఈక్వాలిటీ ల్యాబ్ తన నివేదికలో స్పష్టం చేసింది




## స్విమ్మింగ్ పూల్‌లో స్నానం చేసిన తర్వాత

# ఈ తప్పులు చేయకండి..

## ఆరోగ్యం పాడవుతుంది!




%వేసవి కాలంలో ప్రజలు ఈత కొలనులో స్నానానికి వెళతారు. పిల్లల నుండి పెద్దల వరకు ప్రతి ఒక్కరూ కొలనులో ఈత కొట్టడానికి ఇష్టపడతారు. అయితే మండే వేడి, ఎండలో స్నానం చేసే సమయంలో, తర్వాత గుర్తుంచుకోవలసిన అనేక విషయాలు ఉన్నాయి.శుభ్రమైన కొలనుల్లోనే స్నానం చేయాలని వైద్యులు చెబుతున్నారు. పూల్ నీరు కొద్దిగా మురికిగా ఉంటే, సంక్రమణ ప్రమాదం ఉంది. ముఖ్యంగా చిన్నపిల్లల్లో ఈ ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు.మండుటెండలో స్నానం చేసిన తర్వాత ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఢిల్లీలోని ఆర్‌ఎంఎల్ ఆస్పత్రి సీనియర్ రెసిడెంట్ డాక్టర్ అంకిత్ కుమార్ చెబుతున్నారు. అలా చేయడం వల్ల మీ ఆరోగ్యానికి హాని కలిగించవచ్చు. స్విమ్మింగ్ పూల్‌లో స్నానం చేసే ముందు శరీరాన్ని హైడ్రేట్ చేయడం ముఖ్యం. దీని కోసం పుష్కలంగా నీరు తాగాలి. స్నానం చేసేటప్పుడు పూల్ నీటిని మింగవద్దు. ఇలా చేయడం వల్ల కడుపు సంబంధిత వ్యాధులు వస్తాయి. ఎందుకంటే పూల్ నీటిలో క్లోరిన్ ఉంటుంది. దీన్ని తాగితే కడుపులో ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశం ఉంది.స్నానం చేసే ముందు ఈ విషయాలను గుర్తుంచుకోండిబయట సూర్యకాంతి లేదా వేడి వాతావరణం కారణంగా ఎప్పుడూ కొలనులో నేరుగా స్నానం చేయవద్దు. ఎందుకంటే ఇది శరీర ఉష్ణోగ్రతను ప్రభావితం చేస్తుంది. కొలనులో స్నానం చేసే ముందు కాసేపు నడిచి, కొలనులో కాళ్ళు పెట్టుకుని కూర్చోవాలి. ఇది మీ శరీర ఉష్ణోగ్రతను పూల్ నీటి స్థాయికి తగ్గిస్తుంది. ఇది స్నానం చేసే సమయంలో లేదా తర్వాత ఎలాంటి ఇబ్బందిని కలిగించదు.ఇండోర్ పూల్‌లో స్నానం చేయండికొలనులో కొన్ని గంటల పాటు స్నానం చేస్తారని డాక్టర్ అంకిత్ వివరించారు. ఈ సమయంలో శరీర ఉష్ణోగ్రత తగ్గుతుంది. కానీ పూల్ ఓపెన్ స్కై కింద ఉంటే, సూర్యకాంతి కూడా పై నుండి వస్తూనే ఉంటుంది. ఒక వ్యక్తి స్నానం చేసిన తర్వాత ఎక్కువసేపు ఎండలో ఉంటే, అది ఉష్ణోగ్రతలో అకస్మాత్తుగా పెరుగుతుంది. ఇది డీహైడ్రేషన్ లేదా హీట్ స్ట్రోక్‌కి దారి తీస్తుంది. అలాంటప్పుడు, ఇండోర్ స్విమ్మింగ్ పూల్‌కి వెళ్లండి. మీరు ఓపెన్ ఎయిర్ పూల్‌కు వెళుతున్నట్లయితే ఎక్కువసేపు స్నానం చేయకండి. స్నానం చేసిన తర్వాత ఆశ్రయం ఉన్న ప్రదేశానికి సూచిస్తున్నారు. (నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణుల సలహాలు, సూచనల మేరకు అందించడం జరిగింది. ఏవైనా సందేహాలు ఉంటే నిపుణులను సంప్రదించాలని సూచిస్తున్నాము.)

## కొబ్బరి నీళ్లు తాగితే

# కిడ్నీలో రాళ్లు బయటకు వస్తాయా?

## ఇందులో నిజమెంత..




శరీరంలోని అతి ముఖ్యమైన అవయవాలలో కిడ్నీ ఒకటి. కిడ్నీ ఆరోగ్యం సరిగ్గా లేకపోతే శరీరంలోని వ్యర్థాలు బయటకు పోవు. ఫలితంగా ఆరోగ్యం మొత్తం చెడిపోతుంది.నేటి కాలంలో చాలా మంది కిడ్నీ స్టోన్ సమస్యలతో బాధపడుతున్నారు. కొన్ని సందర్భాల్లో ఈ సమస్యకు శస్త్రచికిత్స కూడా చేయించుకోవల్సి వస్తుంది. నేటి కాలంలో అనారోగ్యకరమైన జీవనశైలి, తప్పుడు ఆహారపు అలవాట్లు కిడ్నీలో రాళ్లకు కారణం అవుతున్నాయి.మీ కిడ్నీలోనూ రాళ్లు ఉంటే జంక్ ఫుడ్‌తో సహా అనేక ఆహారాలకు దూరంగా ఉండాలి. ప్రతిరోజూ కొన్ని ముఖ్యమైన పానీయాలు తీసుకోవడం అలవాటు చేసుకోవాలి. ఫలితంగా కిడ్నీలో రాయి పరిమాణం తక్కువగా ఉంటే మూత్రం ద్వారా బయటకు పోతాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, మూత్రపిండాల్లో రాళ్లు ఉంటే ఎక్కువగా కొబ్బరి నీళ్లు తాగాలి. కొబ్బరి నీళ్లలో పొటాషియం, మెగ్నీషియం చాలా అధికంగా ఉంటాయి. ఇవి కిడ్నీలో రాళ్లను కరిగించడంలో సహాయపడతాయి.అందువల్ల కిడ్నీలో రాళ్లు ఉన్నవారు రెగ్యులర్ గా కొబ్బరి నీళ్లు తాగాలి. ఇందులోని పొటాషియం కిడ్నీలో రాళ్ల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అంతేకాకుండా కొబ్బరి నీళ్లలో ఉండే మెగ్నీషియం మూత్ర నాళాన్ని శుభ్రపరుస్తుందికొబ్బరి నీరు డయేరియా సమస్యలకు కూడా చాలా మేలు చేస్తుంది. అంతేకాకుండా శరీరాన్ని నిర్విషీకరణ చేయడంలో ఈ నీరు చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఇందులో పొటాషియం, మెగ్నీషియం, కార్బోహైడ్రేట్‌లతో సహా అనేక మినరల్స్ ఉంటాయి. ఇవి శరీరాన్ని తాజాగా ఉంచుతాయి.ఇందులోని మెగ్నీషియం, పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. ఫలితంగా గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. అలాగే శరీరంలోని పొటాషియం లోపాన్ని తీర్చడానికి కూడా కొబ్బరి నీల్లు ప్రభావవంతంగా పనిచేస్తాయి. కొబ్బరి నీళ్లలో తగినంత కాల్షియం ఉంటుంది. ఇది ఎముకలను బలోపేతం చేయడంలో సహాయపడుతుంది.



## థైరాయిడ్ సమస్యలు ఉన్నవారు

# ఈ ఆహారాలు తినకూడదు



ఆహారం సరిగా లేకపోతే చాలా సమస్యలు ఎదురవుతాయి. ఇటీవలి కాలంలో రక్తపోటు, గుండె సమస్య వంటి థైరాయిడ్ సమస్యలు కూడా పెరిగిపోతున్నాయి. థైరాయిడ్ సమస్య ఉన్నవారికి ఆహారం చాలా ముఖ్యం.కొన్ని ఆహారాలు తినాలి, కొన్ని ఆహారాలకు దూరంగా ఉండాలి. లేదంటే ఆరోగ్య సమస్య పెరుగుతుంది. ఇది బరువు తగ్గడం, నిద్రలేమి, దాహం, అధిక చెమట, బలహీనత, ఆందోళనకు కూడా కారణమవుతుంది. ఇది ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. మరి థైరాయిడ్ ఉన్నవారు ఏ పదార్థాలు తినకూడదో తెలుసుకుందాం. క్యాబేజీ, క్యాలీఫ్లవర్: థైరాయిడ్ సమస్యలు ఉన్నవారు క్యాలీఫ్లవర్, క్యాబేజీని తినకూడదు. ఇందులోని గిటార్నాయిడ్స్ కంటెంట్ థైరాయిడ్ సమస్యల ప్రమాదాన్ని పెంచుతుంది. సోయా ఉత్పత్తులు: టోఫు, సోయా పాలు, సోయాబీన్స్‌తో సహా సోయా ఉత్పత్తులు గోయిట్రోజెన్‌లు అనే సమ్మేళనాలను కలిగి ఉంటాయి. ఇది పెద్ద మొత్తంలో వినియోగించినప్పుడు థైరాయిడ్ హార్మోన్ ఉత్పత్తికి ఆటంకం కలిగిస్తుంది. మాంసం: థైరాయిడ్ సమస్య ఉన్నవారు మాంసాహారానికి దూరంగా ఉండాలి. ఇది సంతృప్త కొవ్వు, కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. థైరాయిడ్ రోగులకు ఇది మరింత హానికరం. ఇది శరీర ఉష్ణోగ్రత అసాధారణ స్థాయికి పెరుగుతుంది. నట్స్: థైరాయిడ్ సమస్య ఉన్న కొందరికి గింజలను జీర్ణం చేయడం కష్టంగా ఉంటుంది. ఎందుకంటే వాటిలో ఆక్సలేట్, ఫైటేట్ ఎక్కువగా ఉంటాయి. టీ లేదా కెఫిన్ ఉత్పత్తులు: టీ లేదా కెఫిన్ ఉత్పత్తులు థైరాయిడ్ గ్రంధిని ప్రభావితం చేస్తాయి. ఇది క్రమంగా మీ రక్తంలో థైరాయిడ్ స్థాయిని పెంచుతుంది. ఇది కొందరిలో గొంతు నొప్పిని కూడా కలిగిస్తుంది. కొన్ని కూరగాయలు: టమోటాలు, మిరపకాయలు, వంకాయలు, బంగాళదుంపలు థైరాయిడ్ సమస్య ఉన్నవారికి పనికిరానివి. అందుకే థైరాయిడ్ సమస్యలు ఉన్నవారు వైద్యుల సూచనల మేరకు ఈ కూరగాయలకు దూరంగా ఉండటం మంచిది.(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణుల సలహాలు, సూచనల మేరకు అందించడం జరిగింది. ఏవైనా సందేహాలు ఉంటే నిపుణులను సంప్రదించాలని సూచిస్తున్నాము.)


సినీ వాయిస్ CINEMA

# కీరవాణిని కలిసిన సిఎం రేవంత్



తెలంగాణ రాష్ట్ర గీతంగా 'జయ జయహే తెలంగాణ'ని ఇదివరకే అధికారికంగా ప్రకటించారు. ఈ పాటని స్వరపరిచే బాధ్యతల్ని టాలీవుడ్ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణికి అప్పగించారు. ఈ క్రమంలోనే తాజాగా ముఖ్యమంత్రి రేవంత్‌ని కీరవాణి కలిశారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు కూడా కొన్ని బయటకొచ్చాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ సినీ మ్యూజిషియన్స్ అసోసియేషన్ తాజాగా ఓ లేఖ విడుదల చేసింది. తెలంగాణ రాష్ట్ర గీతాన్ని పక్క రాష్ట్రాల వాళ్ళు పాడటమేంటని, ఇది తెలంగాణ కళాకారులను అవమానించడమేనని పేర్కొంది. జూన్ 2న తెలంగాణ అవతరణ దినోత్సవానికి పాటను స్వరపర్చాలనేది సిఎం ఆలోచనగా తెలుస్తోంది. ఈ వివాదం నేపథ్యంలో ఏమి జరుగుతుందో వేచి చూడాల్సిందే!

# టైగర్ నాగేశ్వరరావు'కు అరుదైన ఘనత



%రవితేజ కథానాయకుడిగా గత దసరాకు ప్రేక్షకుల ముందుకు వచ్చిన టైగర్ నాగేశ్వరరావు సినిమా ఇప్పుడు ఓ అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. ఈ సినిమాను చెవిటి, మూగ వారి కోసం ఇండియన్ సైన్ లాంగ్వేజ్‌లో ఓటీటీలోకి అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ ఘనత దక్కించుకున్న తొలి భారతీయ చిత్రంగా చరిత్రలోకి ఎక్కింది. వంశీ ఈ చిత్రానికి దర్శకత్వం వహించగా అభిషేక్ అగర్వాల్ నిర్మించారు. జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందించారు. నిజ జీవిత ఘటనల ఆధారంగా రూపొందించిన ఈ చిత్రానికి థియేటర్లలో మిశ్రమ స్పందన వచ్చింది.

# భజే వాయు వేగం"లో ట్రెడిషనల్ అమ్మాయిగా ఆకట్టుకుంటా..
## హీరోయిన్ ఐశ్వర్య మీనన్

ఎ%స్పై సినిమాలో స్టైలిష్ యాక్షన్ తో ఆకట్టుకున్న హీరోయిన్ ఐశ్వర్య మీనన్%ొా%అందుకు పూర్తి కాంట్రాస్ట్ క్యారెక్టర్ లో "భజే వాయు వేగం"లో కనిపించనుంది. హీరో కార్తికేయ గుమ్మకొండ హీరోగా నటించిన ఈ చిత్రాన్ని ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ బ్యానర్ నిర్మిస్తోంది. హ్యాపీ డేస్ ఫేమ్ రాహుల్ టైసన్ కీలక పాత్రను పోషించాడు. ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ కథతో దర్శకుడు ప్రశాంత్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందించారు. ఈ నెల 31న "భజే వాయు వేగం" సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఈ సందర్భంగా సినిమా హైలైట్స్ తన ఇంటర్వ్యూలో తెలిపింది హీరోయిన్ ఐశ్వర్య మీనన్.'భజే వాయు వేగం" సినిమాలో ఇందు అనే క్యారెక్టర్ చేశాను. ఆమె బ్యూటీషియన్. బ్యూటీషియన్ అంటే సహజంగానే అందంగా ఉంటుంది. ఈ సినిమాలో హీరో పేరు వెంకట్. ఆయన పర్సెప్షన్ లోనే సినిమా అంతా వెళ్తుంది. కథలో నేను కీలకమైన పాత్రగా ఉంటాను. ఇది కమర్షియల్ సినిమా అయినా కమర్షియల్ సినిమాల్లో హీరోయిన్ అలా వచ్చి ఇలా వెళ్లినట్లు నా క్యారెక్టర్ ఉండదు. వెంకట్ కోసం ఈ అమ్మాయి ఏదైనా చేస్తుంది. అంతగా అతన్ని ఇష్టపడుతుంది. "భజే వాయు వేగం" ఒక రా కంటెంట్ మూవీ. యాక్షన్, ఎమోషన్ ఆకట్టుకుంటాయి. నాకు ఇలాంటి సబ్జెక్ట్స్ చేయడం ఇష్టం పైగా యూవీ లాంటి పెద్ద బ్యానర్ నిర్మించింది. సో ఆఫర్ వచ్చిన వెంటనే ఈ సినిమా ఒప్పుకున్నా.%-% ఈ సినిమాలో ట్రెడిషనల్ క్యారెక్టర్ లో కనిపిస్తా. సినిమా చీరకట్టు లేదా ట్రెడిషనల్ దుస్తులు వేసుకుంటా. నాకు ఇలాంటి క్యారెక్టర్స్ చేయడం ఇష్టం ఎందుకంటే రియల్ లైఫ్ లో కూడా నాకు ట్రెడిషనల్ దుస్తులు ధరించేందుకు ఇష్టపడుతుంటా. స్పై సినిమా తర్వాత నాకు తెలుగులో ఆఫర్స్ వచ్చాయి. ఎంపికగా సినిమాలు సెలెక్ట్ చేసుకుంటా వచ్చా. తెలుగులోనే కాదు తమిళం, మలయాళంలో సినిమాలు చేస్తున్నా. తెలుగు ఇండస్ట్రీ అంటే నాకు ఇష్టం. ఇక్కడే ఎక్కువ సినిమాలు చేయాలనుకుంటున్నా. అయితే ఇతర పరిశ్రమల్లో ఎగ్జైటింగ్ ప్రాజెక్ట్స్ వచ్చినప్పుడు నో చెప్పలేం కదా. మలయాళంలో మమ్ముట్టి గారితో మూవీ చేసే ఛాన్స్ వచ్చింది. అలాంటి లెజెండ్ తో కలిసి నటించే అవకాశం ప్రతిసారీ దక్కకపోవచ్చు.%-% స్పై సినిమాలో మోడరన్ డ్రెసెస్, స్టైలిష్ యాక్షన్ ఎపిసోడ్స్ చేశా. "భజే వాయు వేగం" సినిమాలో నా పాత్ర స్పై సినిమాలోని క్యారెక్టర్ కు పూర్తి భిన్నంగా ఉంటుంది. ప్రతి సినిమాను ఇష్టపడే చేస్తాం. కానీ ఫలితం మన చేతుల్లో ఉండదు. నా సినిమాలన్నీ సూపర్ హిట్ కావాలని కోరుకుంటా. కానీ ఆ ఫలితం ఇచ్చేది ప్రేక్షకులు. వాళ్లకు మూవీ నచ్చాలి. వాళ్లు ఆదరించాలి. అప్పుడే విజయం దక్కుతుంది. స్పై సినిమా విషయంలో నేను అనుకునేది ఇదే. ఆ సినిమా కోసం టీమ్ అంతా శ్రమించారు. కానీ రిజల్ట్ అనుకున్నట్లు రాలేదు.%-% "భజే వాయు వేగం" సినిమాలో యాక్షన్, ఎమోషన్ తో పాటు లవ్, రొమాన్స్ కూడా ఉంటుంది. అయితే లవ్ రొమాన్స్ పార్ట్ తక్కువగానే ఉంటుంది. డబ్బు నేపథ్యంగా కథ ఉంటుందా అనేది తెరపైనే చూడాలి. ఆ ట్విస్టులు రివీల్ చేస్తే డైరెక్టర్ ప్రశాంత్ ఊరుకోడు. ఈ సినిమాలో నా క్యారెక్టర్ నేను డబ్బింగ్ చెప్పలేదు. మరో వాయిస్ బాగుంటుందని




డైరెక్టర్ భావించాడు.%-% కార్తికేయతో కలిసి నటించడం హ్యాపీగా ఉంది. ఆయన ఆర్ఎక్స్ 100 సినిమా చూశాను. కార్తికేయతో సినిమా చేయాలని ఉండేది. అతను అందరితో ఫ్రెండ్లీగా ఉంటారు. నేను భరతనాట్యం డ్యాన్సర్ ను. మంచి డ్యాన్స్ నెంబర్స్ చేయాలనే కోరిక ఉంది. డ్యాన్స్ చేయడాన్ని ఇష్టపడతా. ఇప్పటిదాకా మంచి డాన్స్ నెంబర్ నాకు దక్కలేదు. పర్ ఫార్మెన్స్ ఓరియెంటెడ్ క్యారెక్టర్స్ చేయాలని ఉంది. కమర్షియల్ సినిమా హీరోయిన్ గా పేరు తెచ్చుకోవడమూ ముఖ్యమనే భావిస్తా.%-% యూవీ క్రియేషన్స్ ఎన్నో అద్భుతమైన సినిమాలను నిర్మించింది. ఇలాంటి పేరున్న సంస్థలో హీరోయిన్ గా సినిమా చేయడం గర్వంగా ఉంది. వంశీ, ప్రమోద్ గారు మా ప్రొడ్యూసర్స్. మంచి కంటెంట్ తో సక్సెస్ ఫుల్ సినిమాలు చేస్తున్నారు. యూవీ సంస్థ తమ సినిమాకు పనిచేసే అందరినీ బాగా చూసుకుంటారు. హంబుల్ గా ఉంటారు. నాకు ఈ సంస్థలో పనిచేసిన ఎక్స్‌పీరియన్స్ ఎంతో హ్యాపీనెస్ ఇచ్చింది.%-% నేను స్పై మూవీ తర్వాత "భజే వాయు వేగం" చేసినా ఫస్ట్ సైన్ చేసిన మూవీ మాత్రం "భజే వాయు వేగం". సో నన్ను టాలీవుడ్ కు పరిచయం చేసింది దర్శకుడు ప్రశాంత్ రెడ్డి అనుకోవాలి. ఆయన ఇందు క్యారెక్టర్ కోసం నేనే బాగుంటాను అని తీసుకున్నారు. ఫోన్ లో ఈ స్క్రిప్ట్ చెప్పినప్పుడు చాలా మంచి సినిమా అవుతుందని అనిపించింది. నేను తెలుగు సినిమాలకు బాగుంటాను అని ప్రశాంత్ గెస్ చేశాడు. ఆయన చాలా స్ట్రిక్ట్. సినిమా మీద క్లారిటీ ఉన్న డైరెక్టర్. ప్రశాంత్ ప్రతిభ థియేటర్ లో మీరంతా చూస్తారు. సెట్ అయ్యిందే పాటకు రధన్ మ్యూజిక్ ఇచ్చాడు. ఆ పాట బాగా పాపులర్ అయ్యింది.%-% తమిళనాడులో ఈరోడ్ అనే చిన్న టౌన్ మాది. మధ్య తరగతి కుటుంబం. మా బ్రదర్ డాక్టర్. నేను ఇంజినీరింగ్ చేశా. స్కూల్ లో చదువుకుంటున్న టైమ్ లోనే నేను బాగా పాపులర్. కమర్షియల్ యాడ్స్ లో నటించడం, స్కూల్ కల్చరల్ యాక్టివిటీస్ లో పార్టిసిపేట్ చేయడంతో బాగా పేరొచ్చింది. ఇంజినీరింగ్ పూర్తయ్యాక పూర్తిగా నటన మీద ఫోకస్ చేశాను. నేను పరిశ్రమలో తెచ్చుకున్న గుర్తింపునకు గర్వంగా ఉంది. ఇదంతా నాకు నేనుగా సొంతంగా తెచ్చుకున్న పేరు. ప్రేక్షకుల అభిమానం పొందడం అనేది ఏ ఆర్టిస్టుకైనా ముఖ్యం. ఆఫర్స్, సక్సెస్ తర్వాత ముందు ప్రేక్షకుల యాక్సెప్టెన్సీ ఉంటే ఇక్కడ కెరీర్ బాగుంటుంది. ఆ ఆదరణ పొందడం కోసం ప్రయత్నిస్తున్నా. తెలుగులో ప్రస్తుతం మూడు సినిమాలు చేస్తున్నా. ఒక సినిమా సైన్ చేశా. త్వరలో ఆ మూవీ అనౌన్స్ చేయబోతోంది. మరో రెండు మూవీస్ కు డిస్కషన్స్ జరుగుతున్నాయి. తమిళంలో ఓ లవ్ స్టోరీ చేస్తున్నా.

క్రీడా వాయిస్

# నాదల్, నాగల్ ఔట్





రెండోరౌండ్‌కు జ్వెరేవ్, సిన్నర్

పారిస్: ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ పురుషుల సింగిల్స్ 14సార్లు టైటిల్ విజేత రఫెల్ నాదల్‌తోపాటు భారత సంచలనం సుమిత్ నాగల్ తొలిరౌండ్‌లోనే ఓటమిపాలయ్యారు. గాయం కారణంగా రెండేళ్ల తర్వాత మళ్లీ రాకెట్ పట్టిన నాదల్ 3-6, 6-7(5-7), 3-6తో 4వ సీడ్ జ్వెరేవ్(జర్మనీ) చేతిలో ఓటమిపాలయ్యాడు. ఇక భారత సంచలనం సుమిత్ నాగల్ 18వ సీడ్ ఖచనోవ్(రష్యా) చేతిలో వరుససెట్లలో ఓడాడు. ఈ మ్యాచ్‌లో నాగల్ 2-6, 0-6, 6-7(5-7)తో ఖచనోవ్ చేతిలో ఓడాడు. ముఖ్యంగా మూడో సెట్‌లో నాగల్ అద్భుతంగా పుంజుకొని సీడెడ్ క్రీడాకారుణికి ముచ్చెమటలు పట్టించాడు. ఇక ఇటలీకి చెందిన జెన్నిక్ సిన్నర్ రెండోరౌండ్‌లోకి ప్రవేశించాడు. సోమవారం జరిగిన తొలిరౌండ్ పోటీలో సిన్నర్ 6-3, 6-3, 6-4తో క్రిస్టోఫర్ ఎబోంక్స్(అమెరికా)ను చిత్తుచేశాడు. గాయం నుంచి కోలుకొని గ్రాండ్‌స్లామ్ టోర్నీలో ఎంట్రీ ఇచ్చిన సిన్నర్ పూర్వ ప్రదర్శనను కనబరిచాడు. ఇందులో 32 విన్నింగ్ షాట్స్ ఉన్నాయి. అలాగే రోలాండ్ గారోస్‌లో రికార్డును 29-2కు పెంచుకున్నాడు. మరోపోటీలో 2016రన్నరప్ ఆండీ ముర్రే తొలిరౌండ్‌లోనే ఓటమిపాలయ్యాడు. తొలిరౌండ్‌లో ముర్రే 4-6, 4-6, 2-6తో మూడు గ్రాండ్‌స్లామ్ టైటిళ్ల విజేత స్టాన్ వావ్రింకా చేతిలో ఓడాడు. మరో పోటీలో 9వ సీడ్ సిట్సిపాస్(గ్రీక్) 7-6(9-7), 6-4, 6-1తో ఫుస్కోవిక్(హంగేరీ), అగర్-అలిసిమి(కెనడా) 6-2, 6-4, 6-4తో నిషికోరి(జపాన్)ను ఓడించి రెండోరౌండ్‌కు చేరారు. స్వైటెక్, వోంద్రుసోవా ముందుకు. మహిళల సింగిల్స్‌లో టాప్‌సీడ్ ఇగా స్వైటెక్(పోలండ్), 5వ సీడ్ వోంద్రుసోవా(చెక్ రిపబ్లిక్) శుభారంభం చేశారు. సోమవారం జరిగిన తొలిరౌండ్ పోటీలో స్వైటెక్ 6-1, 6-2తో జేంజియన్(ఫ్రాన్స్), వోంద్రుసోవా 6-1, 6-3తో మసరోవా(స్పెయిన్)లను సునాయాసంగా ఓడించారు. మరోపోటీలో 8వ సీడ్ జబీర్ 6-3, 6-2తో విక్కెర్రీ(అమెరికా), 12వ సీడ్ పొలిని(ఇటలీ) 6-3, 6-4తో సబిలి(ఆస్ట్రేలియా)ను ఓడించారు. 44

# చిరస్మరణీయ విజయాలు మన సొంతం

ఫైనల్లో ఓటమితో అధైర్య పడొద్దు
సన్‌రైజర్స్ కావ్యా మారన్

చెన్నై: ఈ సీజన్‌లో ఎన్నో చిరస్మరణీయ విజయాలను సాధించామని సన్‌రైజర్స్ ఫ్రాంఛైజీ యజమాని కావ్యా మారన్ అన్నారు. ఐపిఎల్ ఫైనల్ ఓటమి అనంతరం డ్రెస్సింగ్ రూంలో నిరుత్సాహంలో ఉన్న ఆటగాళ్లను ఆమె ఉత్సాహపరిచేలా మాట్లాడారు. "ఈ సీజన్‌లో మీరు నిజంగా మమ్మల్ని ఎంతో గర్వించేలా చేశారు. టి20 క్రికెట్ ఆడే విధానాన్ని మీరు పునర్ నిర్వచించారు. ఐపిఎల్‌లో ప్రతి ఒక్కరూ సన్‌రైజర్స్ గురించి మాట్లాడుకునేలా చేశారు. కానీ ఈ రోజు మనది కాదు%ొా% అంతే! కానీ టోర్నీలో మీరు ఎంతో చక్కగా ఆడారు%ొా% బ్యాట్‌తోనూ, బంతితోనూ మీ ప్రదర్శనలు అమోఘం. మీ అందరికీ కృతజ్ఞతలు. గత సీజన్‌లో చివరి స్థానంలో ఉన్నాం.. ఈ సీజన్‌లో రన్నరప్‌గా నిలిచాం. అభిమానులు పెద్ద సంఖ్యలో మైదానాలకు వచ్చారంటే%ొా% అది మీ వల్లే. ఈరోజు కెకెఆర్ ఐపిఎల్ చాంపియన్‌గా నిలిచినా.. ప్రతి ఒక్కరూ సన్‌రైజర్స్ గురించే మాట్లాడుకుంటున్నారు%ొా% ఈ టోర్నీలో మనం ఆడిన ఆటను అందరూ గుర్తుంచుకుంటారు. ఎవరూ నిరుత్సాహపడవద్దు%ొా% మనం ఫైనల్స్ వరకు వచ్చామంటే మన ప్రదర్శనను ఏమాత్రం తక్కువ చేయడానికి వీల్లేదు. అందరికీ మరొక్కసారి కృతజ్ఞతలు%ొా% త్వరలోనే మళ్లీ కలుసుకుందాం" అంటూ కావ్యా మారన్ తన సందేశం వినిపించారు. కోల్‌కతా నైట్‌రైడర్స్ చేతిలో ఫైనల్లో ఓటమి అనంతరం కావ్యా మారన్ కన్నీటిపర్యంతమయిన సంగతి తెలిసిందే. అయితే, అంత బాధలోనూ ఆమె తమ ఆటగాళ్లను ఓదార్చిన తీరు అందరినీ ఆకట్టుకుంది. కోహ్లికి ఆరెంజ్, హర్షల్‌కు పర్పుల్ క్యాప్స్%ొా% ఐపిఎల్ సీజన్-17 ఫైనల్లో ఓటమితో సన్‌రైజర్స్ హైదరాబాద్ మరోసారి రన్నరప్‌తో సంతృప్తి పడాల్సి వచ్చింది. ఇక ఈ సీజన్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్లకు అందజేసే ఆరెంజ్ క్యాప్‌ను విరాట్ కోహ్లి(బెంగళూరు) అందుకున్నాడు. అతడు 15మ్యాచుల్లో 741పరుగులతో అగ్రస్థానంలో నిలిచాడు. 61.75 స్ట్రయిక్ రేట్‌తో ఒక సెంచరీ, 5 అర్ధసెంచరీలతో రాణించాడు. ఇందులో 113పరుగుల అత్యధిక స్కోర్ ఉండగా.. 154.69 స్ట్రయిక్‌రేట్‌తో ఈ సీజన్ మిగతా బ్యాటర్లకు అందనంత ఎత్తులో ఉన్నాడు. ఇక పంజాబ్ కింగ్స్ బౌలర్ హర్షల్ పటేల్



14మ్యాచుల్లో 9.73ఎకానమీతో 24వికెట్లు పడగొట్టి పర్పుల్ క్యాప్‌ను అందుకున్నాడు. నితీశ్ రెడ్డి(సన్‌రైజర్స్)కి ఎమర్జింగ్ ప్లేయర్ ఆఫ్ ది సీజన్, సునీల్ నరైన్(కోల్‌కతా) ఆల్‌రౌండర్ ఆఫ్ ది సీజన్‌తో పాటు మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్ అవార్డులు దక్కాయి. మొత్తం ఈ సీజన్‌లో ఆడిన 74మ్యాచ్‌లకు సంబంధించి ఆటగాళ్లకు, విజేత, రన్నరప్‌తోపాటు ప్రతి మ్యాచ్ విజేత, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ ఇలా.. మొత్తం మ్యాచ్‌లకు సంబంధించి ఐపిఎల్ నిర్వాహకులు ప్రైజ్ మనీ రూ.46.5కోట్లు అందజేశారు.ప్రైజ్‌మనీ వివరాలు..

# ఒసాక శుభారంభం..

### అల్కరాజ్, ఒస్టాపెంకో ముందంజ

పారిస్ (ఫ్రాన్స్) : జపాన్ టెన్నిస్ స్టార్ నవొమి ఒసాక పునరాగమనంలో ఆకట్టుకునే ప్రదర్శన చేసింది. ఫ్రెంచ్ ఓపెన్ మహిళల సింగిల్స్ తొలి రౌండ్లో శుభారంభం చేసింది. ఆదివారం జరిగిన తొలి రౌండ్ మ్యాచ్‌లో 6-1, 4-6, 7-5తో లూసియ (ఇటలీ)పై మూడు సెట్ల మ్యాచ్‌లో విజయం సాధించింది. ఆరు ఏస్‌లు సంధించిన ఒసాక.. ఐదు బ్రేక్ పాయింట్లతో మెరిసింది. తొమ్మిదో సీడ్ జెలెనా ఒస్టాపెంకో వరుస సెట్లలో గెలుపొందింది. రోమానియ అమ్మాయి జాక్వలైన్‌పై 6-4, 7-5తో అలవోక విజయం సాధించింది. చైనా అమ్మాయి వాంగ్ యఫాన్ 6-3, 6-3తో మరియ టిమోఫెవపై వరుస సెట్లలో ఏకపక్ష విజయం నమోదు చేసింది. పురుషుల సింగిల్స్‌లో మూడో సీడ్ కార్లోస్ అల్కరాజ్ ముందంజ వేశాడు. తొలి రౌండ్ మ్యాచ్‌లో 6-1, 6-2, 6-1తో



అమెరికా ఆటగాడిపై ఏకపక్ష విజయం సాధించాడు. ఆరో సీడ్ ఆంద్రీ రూబ్లెవ్ 6-2, 6-7(3-7), 6-3, 7-5తో డానియల్‌పై గెలుపొందగా..పదో సీడ్ దిమిత్రివ్ 6-4, 6-3, 6-4తో అలెగ్జాండర్‌ను చిత్తు చేశాడు. బ్రాండన్ నకషిమ 6-1, 6-7(6-8), 6-3, 6-2తో సహచర అమెరికన్‌పై సాధికారిక విజయం సాధించాడు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com